

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :190 | గురువారం నవంబర్ 05, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

‘అగ్నివీర్’లకు శుభవార్త..

పదవీకాలం రెండేళ్లు పొడిగింపు!



2లో..

అగ్నివీరుల పదవీకాలం రెండేళ్లు పొడిగింపు.
నాలుగేళ్ల నుంచి ఆరేళ్లకు పెంపు.
కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం.
సుమారు 18 వేల మంది అగ్నివీరులకు ప్రయోజనం.

దేశీ జీపీఎస్‌లో కీలక అడుగు..

నిర్దేశిత కక్ష్యలోకి ఎన్‌వీఎస్-03



- నావిక్ వ్యవస్థ బలోపేతానికి ఇస్రో కీలక విజయం.
- ఎన్‌వీఎస్-03 ఉపగ్రహానికి కక్ష్య పెంపు విజయవంతం.
- నిర్దేశిత జియోసింక్రోనస్ కక్ష్యలోకి ఉపగ్రహం.
- జీపీఎస్‌కు ప్రత్యామ్నాయంగా నావిక్ వ్యవస్థ.
- నావిక్ సేవల సామర్థ్యం మరింత పెంపు.
- భారత్‌తో పాటు 1,500 కి.మీ. పరిధిలో సేవలు.

స్వదేశీ నేవిగేషన్ వ్యవస్థ బలోపేతం దిశగా కీలక అడుగుపడింది. ఇటీవల జీఎస్ఎల్వీ ఎఫ్-18 నింగిలోకి తీసుకెళ్లిన ఎన్‌వీఎస్-03 (ఎఐ-03) నేవిగేషన్ ఉపగ్రహానికి కక్ష్య పెంపు విన్యాసాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ విజయవంతంగా చేపట్టింది. నిర్దేశిత జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.అమెరికా జీపీఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఇస్రో సొంతంగా నావిక్ వ్యవస్థ కోసం చేస్తున్న ప్రయత్నాలకు అద్దంకులు ఎదురవుతూనే ఉన్నాయి. గతంలో ప్రయోగించిన కొన్ని ఉపగ్రహాల్లో పలు అణుగడియారాల్లో తలెత్తిన సాంకేతిక సమస్యలు, ఎన్‌వీఎస్-02 ప్రయోగం విఫలం కావడంతో నావిక్ వ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. ఇప్పుడు ఎన్‌వీఎస్-03 నిర్దేశిత కక్ష్యకు చేరడం విజయంగా భావిస్తున్నారు. దీంతో నేవిగేషన్ సేవల సామర్థ్యం మరింత పెరగనుంది. నావిక్ వ్యవస్థ ద్వారా భారత భూభాగంతోపాటు సరిహద్దుల వెలుపల సుమారు 1500 కిలోమీటర్ల పరిధిలో అత్యంత కచ్చితమైన సమాచార సేవలు అందనున్నాయి. రవాణా, విమానయానం, సముద్ర ప్రయాణాలు, వాహనాల పర్యవేక్షణ, అత్యవసర సేవలు తదితర రంగాల్లో ఈ వ్యవస్థ కీలకంగా ఉపయోగపడనుంది.

‘మురసు’ ప్రభావం.. ఖమ్మంలో భారీ వర్షాలు

ములకాలపల్లి: పాములేరు వాగుపై నిర్మించిన తాత్కాలిక రహదారి కోతకు గురై నిలిచిన రాకపోకలు



2లో..

ఖమ్మం: మురసు తుపాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంగళవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. పలు చోట్ల విద్యాలయాలకు సెలవులు ప్రకటించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. భద్రాద్రి ములకాలపల్లి మండలం కంపగూడెం అడ్డరోడ్డు సమీపంలోని పాములేరు వాగుపై వంతెన కూలిపోయిన నేపథ్యంలో నిర్మించిన తాత్కాలిక రహదారి బుధవారం ఉదయం కోతకు గురైంది. దీంతో పాల్వంచ-దమ్మపేట

యాదవుల ఆత్మగౌరవానికి పెద్దపీట..

సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండుగ హోదా: సీఎం రేవంత్ రెడ్డి



- యాదవుల ఆత్మగౌరవం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం.
- సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండుగ హోదా.
- సమ్మేళనం నిర్వహణకు రూ.5 కోట్లు మంజూరు.
- హైదరాబాద్ అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకం.
- తెలంగాణలో కులగణన దేశానికే ఆదర్శం.
- యాదవులకు రాజకీయ, సామాజిక ప్రాధాన్యత.
- భవిష్యత్తులో యాదవులకు తగిన వాటా కల్పిస్తాం.
- యాదవుల ఆత్మగౌరవానికి భంగం కలగనివ్వం.

యాదవుల ఆత్మగౌరవం తెలంగాణ ప్రజలందరి ఆత్మగౌరవమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని యాదవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సదర్ సమ్మేళనం కేవలం యాదవులకే పరిమితమైన వేడుక కాదని, తెలంగాణ సమాజం గర్వించదగిన ఆత్మగౌరవ వేడుక అని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవుల పాత్ర ఎంతో కీలకమని సీఎం కొనియాడారు. ప్రస్తుతం గోల్కొండ కోటగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు గొల్లంకొండగా ప్రసిద్ధి చెందిందని గుర్తుచేశారు. యాదవ సోదరుల సహకారం, ఆదరణతోనే హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన ప్రజలను యాదవులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని ప్రశంసించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలనే ఆలోచన చేయలేదని, తమ ప్రభుత్వం యాదవుల ఆకాంక్షలను గౌరవిస్తూ సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండుగ హోదా కల్పించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మేళనం నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు.
తెలంగాణలో తమ ప్రభుత్వం కులగణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం అన్నారు. తెలంగాణ మోడల్‌ను దేశంలోని ఇతర రాష్ట్రాలు

రాష్ట్రవ్యాప్తంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు



2లో..

- లబ్దిదారులు ,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపు
- రాష్ట్రంలో 2,21,500 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు పూర్తి

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి పొన్నం ప్రభాకర్



2లో..

సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్



2లో..

సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్.
అర్నబ్, మురసు తుపాన్ల నష్టంపై ఆరా.
వారం వ్యవధిలో రెండు తుపాన్ల ప్రభావం.
రైతులకు భారీగా పంట నష్టం.
రోడ్లు, విద్యుత్ వ్యవస్థలకు తీవ్ర నష్టం.

ఏపీ లిక్కర్ స్కామ్.. ఈశ్వర్ కిరణ్ ఈడీ కస్టడీకి కోర్టు అనుమతి



2లో..

హైదరాబాద్: ఏపీలో మద్యం రవాణా కుంభకోణం కేసులో ఈశ్వర్ కిరణ్ కుమార్‌రెడ్డిని ఈడీ (జుణ) కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రెండు రోజుల పాటు అతన్ని ఈడీ అధికారులు విచారించనున్నారు. విజయవాడ జైలులో ఉన్న నిందితుడిని పీటీ వారెంట్‌పై సోమవారం నాంపల్లి కోర్టులో ఈడీ అధికారులు హాజరుపర్చారు.

పంటల బీమా పరిహారం త్వరగా అందించాలి.. కేంద్ర బృందాన్ని కోరిన చంద్రబాబు

- కరవు, తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి.
- కేంద్రం ఉదారంగా ఆర్థిక సాయం అందించాలి.
- వీబీజీ రామ్‌జీ పనిదినాలు 200కు పెంచాలి.
- అర్హులైన కరవు బాధితులకు డ్రాట్ కార్డులు జారీ చేయాలి.
- పంటల బీమా పరిహారం త్వరగా అందించాలి.
- 21 జిల్లాల్లో 388 మండలాలు కరవు ప్రభావితం.



2లో..

ఈనెల 23న మేయర్లు, ఛైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారం: ఎస్ఈసీ



2లో..

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 05, 2026

సంపాదకీయం

యూపీ.. తుది యుద్ధానికి తొలి పోరాటం



నవంబర్ 1న దేశ రాజధానిలో కాంగ్రెస్ ర్యాలీ కోసం వచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులను చూస్తే 12 సంవత్సరాలు అధికారంలో లేకపోయినా ఆ జాతీయ రాజకీయ పార్టీ అధిష్ఠానం ఎంత శక్తిమంతమైనదో తెలుస్తోంది. ముఖ్యమంత్రులు, మంత్రులు, పీసీసీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులందరికీ టార్గెట్ విధించి రకరకాల మార్గాల ద్వారా పార్టీ శ్రేణులను ఢిల్లీకి రప్పించారు. రామ్‌లీలా మైదానం పూర్తిగా నిండిందని కాంగ్రెస్ వర్గాలు, చాలా చోట్ల ఖాళీగా కనిపించిందని బీజేపీ వర్గాలు చెప్పుకున్నప్పటికీ కాంగ్రెస్ అధిష్ఠానం తన పూర్తి శక్తియుక్తుల్ని ప్రదర్శించిందని మాత్రం అర్థమవుతోంది. ఎన్ని లక్షల మంది జనం హాజరయ్యారో చర్చించడం ముఖ్యమే కావొచ్చు. కానీ ఎన్నికల అక్రమాలకు వ్యతిరేకంగా సందేశాన్ని ఎంత బలంగా పంపారన్నది అంతకంటే ముఖ్యం. మాక్ పార్లమెంట్, రామ్‌లీలా ర్యాలీ ద్వారా ప్రతిపక్షాలు సంఘటితం కావడం విస్మరించలేని విషయమే అయినా ఎమర్జెన్సీ సమయంలోనూ, యూపీఏ చివరి రోజుల్లోనూ రామ్‌లీలాలో నిర్వహించిన నిరసనలు చూపిన ప్రభావాన్ని ప్రతిపక్షాలు పునరావృతం చేయగలవా అన్నది కోటి రూకల ప్రశ్న.

ప్రతిపక్షాలు కోరినట్లు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను జైలుకు పంపడం, ప్రధానమంత్రి నరేంద్రమోదీని గద్దె దించి ఆయనపై చట్టపరమైన చర్యలు చేపట్టడం సాధ్యమవుతుందా? మాక్ పార్లమెంట్ ద్వారా జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించినంత మాత్రాన నిజమైన పార్లమెంట్‌లో ఆయనను ఇంటికి పంపడం చేయగలరా? అవేవీ ఇప్పట్లో జరిగేవి కావని కాంగ్రెస్‌కూ, ఇతర ప్రతిపక్షాలకూ తెలియకపోలేదు. అసలైన యుద్ధంలో ఏమీ చేయలేనప్పుడు ఉత్తుత్తి యుద్ధంలో ఓడించామన్న సంతృప్తి మాత్రమే మిగులుతుందని, నిజమైన పోరాటం ఇంకా ముందున్నదని వారికి బాగా తెలుసు. ఈ లోపు ప్రజాభిప్రాయాన్ని సాధ్యమైనంత మేరకు తమ వైపుకు మళ్లించేందుకు ఇలాంటి ప్రతీకాత్మక పోరాటాలు ఎన్నో చేయాల్సి ఉంటుంది.

ఓటర్ జాబితాల సమగ్ర ప్రత్యేక సవరణ (సర్)పై దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన నిరసన ప్రదర్శనల ద్వారా ప్రతిపక్షాలు జాతీయ, అంతర్జాతీయ ప్రచారాన్ని సాధించి ఉండవచ్చు కానీ ఈ పోరాటాన్ని క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లనంత వరకూ కాంగ్రెస్ అనుకున్న ఫలితాలు సాధించలేదు. 'కోట్లాది ప్రజల ఓటు హక్కును తొలగించారన్న మాట వాస్తవమైతే ఆ కోట్లాది ప్రజలు వీధుల్లోకి ఎందుకు రావడం లేదు?' అని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా ప్రశ్నించారు. ఆయన మాటల్ని నిజం చేయాలంటే కాంగ్రెస్ పార్టీ ఓట్లు కోల్పోయిన వారి వద్దకు వెళ్లాలి. ఆయా రాష్ట్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కు కోసం పోరాడేలా చేయాలి. అది అంత సులభమైన విషయం కాదు. అలా చేయలేకపోయినా ఇప్పటి నుంచి జరిగే ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓటర్లలో చైతన్యం తీసుకువచ్చి తమ వైపుకు తిప్పుకునేలా చేయగలగాలి. అంటే జరగాల్సింది తమపై ప్రజల్లో విశ్వసనీయతను పెంచే రాజకీయ పోరాటం మాత్రమే.

వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్‌తో పాటు ఏడు రాష్ట్రాల్లోను, 2028లో కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణతో పాటు 9 రాష్ట్రాల్లోనూ ఎన్నికలున్నాయి. మెజారిటీ రాష్ట్రాల్లోనూ, 2029లో జాతీయ స్థాయిలోనూ బీజేపీని తుడిచిపెట్టగలిగిన సత్తా కాంగ్రెస్, ప్రతిపక్షాలకు ఎంత మేరకు ఉన్నది? ప్రతిపక్షాలు ఢిల్లీలో నిరసన తెలుపుతున్న సమయంలోనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఎన్నికల సంసిద్ధతను సమీక్షించారు. ఆ తర్వాత అమిత్ షా తెలంగాణలో కూడా పర్యటించి 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి-- అరాచకత్వాన్ని నిర్మూలించండి' కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన పాదయాత్రలో స్వయంగా పాల్గొన్నారు. స్పష్టంగా చెప్పాలంటే 'బీజేపీకి రాజకీయాలు చేయడం తెలుసు, కాంగ్రెస్‌కు నినాదాలు చేయడం మాత్రమే తెలుసు' అన్న అభిప్రాయం కాంగ్రెస్ పార్టీలోనూ నెలకొన్నది.

ఈ అపప్రథ పోవాలంటే కాంగ్రెస్ సంస్థాగతంగా బలోపేతమై, క్రింది స్థాయి వరకూ పార్టీని పటిష్ఠంగా పునర్నిర్మించాలి. అన్నిటికన్నా ముఖ్యమైనది నిధుల సమస్య. ఎన్నికల కమిషన్‌పై ఢిల్లీలో పోరాటం మూలంగా భారీ ఎత్తున నిధులు ఖర్చుపెట్టాల్సి వచ్చింది. ఎన్ని పోరాటాలకని ముఖ్యమంత్రులు, మంత్రులు, పార్టీ నేతలు ఖర్చు పెట్టగలరు? ఇక రాబోయే రెండు సంవత్సరాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం కూడా పార్టీకి పెద్ద ఎత్తున నిధులు అవసరం. సార్వత్రక ఎన్నికల వరకు వచ్చేసరికి ఖజానా ఖాళీ అయి, మూటలు రాని పరిస్థితి ఏర్పడుతుంది. బీజేపీకి ఆ కొరత లేదు. బడా పారిశ్రామికవేత్తల అండతో ఎన్ని ఎన్నికల్లో అయినా సులభంగా పోరాడగలదు. ప్రతిపక్షాలను తిప్పికొట్టేందుకు ఎటువంటి ప్రచారాన్నయినా చేయగలదు.

కాంగ్రెస్‌కు మరో సమస్య ఆ పార్టీ సంస్కృతి. కర్ణాటకలో ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పదవి చేపట్టి వంద రోజులు పూర్తయ్యాయో లేదో, నాలుగు ఎమ్మెల్సీ సీట్లలో పార్టీ ఓడిపోయింది. ఓబీసీ నేత సిద్దరామయ్యను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించడం, ఆయనపై పార్టీ నేతలే స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారన్న ప్రచారం సాగడం ఈ ఓటమికి కారణం కావచ్చు. ఓట్ చోరీ ర్యాలీ కోసం వచ్చిన తెలంగాణకు చెందిన ఒక మంత్రి, శాసనసభ్యుడు ఢిల్లీలోని ఒక హోటల్లో డీసీసీ నియామకాలపై దుర్భాషలాడుకున్నారు. పంజాబ్‌లో చరణ్‌జిత్ సింగ్ ఛన్నీ, సుఖ్జిందర్ సింగ్ రంధావా, ప్రతాప్ సింగ్ బాజ్వాల మధ్య అంతర్గత విభేదాలను అరికట్టి, ఎన్నికల్లో ఏకతాటిపై నడిపించడం కాంగ్రెస్‌కు శక్తికి మించిన పని అవుతోంది. దాదాపు ప్రతి రాష్ట్రంలోనూ పార్టీ నేతల మధ్య అంతర్గత కలహాలు ఉన్నాయి. 'సర్'పై పార్టీ నేతలందర్నీ ఏక తాటిపై తీసుకురావడం గొప్ప విషయమే కావచ్చు కానీ, అన్ని రాష్ట్రాల్లోనూ పార్టీపై పట్టు బిగించి, బీజేపీని ఎదుర్కొనేందుకు ఒక పటిష్ఠమైన యంత్రాంగాన్ని రూపొందించకపోతే ఎన్ని నిరసనలు నిర్వహించినా ఫలితం ఉండదు.

గతంలో అహ్మద్ పటేల్, గులాంనబీ ఆజాద్, వీరప్ప మొయిలీ, దిగ్విజయ్ సింగ్ వంటి హేమాహేమీలు పార్టీ కార్యాలయాలకు నిరంతరం హాజరవుతూ కార్యకర్తలు, నేతల గోడు వింటూ సరైన మార్గదర్శనం చేసేవారు. ఇప్పుడు అలా వినేవారూ లేరు. రాహుల్ ఎన్జీఓ సంస్కృతికి ప్రాధాన్యమిస్తే కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఏ కొందరికో మినహా మెజారిటీ నేతలకు లభ్యం కారనే విమర్శలు లేకపోలేదు. ఈ అభిప్రాయాన్ని మార్చి కాంగ్రెస్‌ను మళ్లీ కార్యకర్తల పార్టీగా మార్చాల్సిన అవసరం ఉన్నది. మంచికో చెడుకో ఇవాళ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాదు, ప్రతిపక్షాలకు కూడా రాహుల్ గాంధీ నాయకుడుగా కనపడడం ఒక పరిణామ క్రమంలో జరిగింది. అయితే రాహుల్ గాంధీ ప్రతిపక్షాల అభ్యర్థి అయితే, నరేంద్రమోదీ ఆయనను సులభంగా ఢీకొనగలరని బీజేపీ వర్గాలు ఇప్పటి వరకూ విశ్వాసంతో ఉన్నాయి. ఆ అభిప్రాయాన్ని మార్చేందుకు రాహుల్ పడుతున్న కష్టం సరిపోతుందని చెప్పలేం. బీజేపీ ఇప్పటి వరకూ అనేక రాష్ట్రాల్లో నరేంద్రమోదీనే ప్రధాననేతగా రంగంలోకి దించి ఎన్నికల విజయాలు సాధిస్తూ వచ్చింది. రాహుల్ మాత్రమే కాదు, స్థానిక కాంగ్రెస్ నేతలు కూడా మోదీ ధాటిని ఎదుర్కోలేకపోతున్నారు. దేశంలో నిరాశా నిస్పృహలకు గురైన శక్తులన్నిటికీ కాంగ్రెస్, ఇండియా కూటమి ఆశ్రయం కలిగించవచ్చు కానీ, అది వివిధ సామాజిక వర్గాలకు, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు వేదికగా మారాల్సి ఉన్నది.

2024లో బీజేపీకి 240 సీట్లే వచ్చాయని ప్రతిపక్షాలు సంబరపడ్డాయి. అయితే అప్పటితో పోలిస్తే ఇప్పుడు దేశంలో ప్రతిపక్షాల ముఖచిత్రం మారింది. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ పరాజయం పాలయ్యారు. తమిళనాడులో ఎంకె స్టాలిన్‌కు ఉద్వాసన పలికారు. బిహార్‌లో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ బలం 80 సీట్ల నుంచి 25 సీట్లకు పడిపోయింది. శరద్ పవార్ ఎన్సీపీ, ఉద్దవ్ ఠాక్రే శివసేన ముక్కలయ్యాయి. వామపక్షాల ఉనికి రోజురోజుకూ ప్రశ్నార్థకమవుతోంది. ఇండియా కూటమిలో డీఎంకే లేకపోగా, ఆప్, బీఎస్పీ, వైసీపీ, బీజేడీ, బీఆర్ఎస్ లాంటి పార్టీలు కూడా దూరంగా ఉన్నాయి. మరి రాహుల్ సారథ్యంలో ఇండియా కూటమి బలమైన ఎన్డీఏకు ఏ విధంగా పోటీ ఇవ్వగలదు?'అంగదుడి పాదం లాంటిది బీజేపీ. దాన్నెవరూ కదల్చలేరు' అని ఉత్తరప్రదేశ్‌లో అమిత్ షా నినదించారు. 'రామ్‌లీలా మైదాన్‌లో మహాభారత యుద్ధం ప్రారంభమైంది. ఢిల్లీ రోడ్డు లక్నో గుండానే వెళుతుంది' అని రామ్‌లీలా మైదాన్‌లో అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. 1991 లో యూపీలో విజయభేరి మోగించిన తర్వాతే కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగలిగింది. ప్రతిపక్షాలు ఇప్పుడు అదే కలను కంటున్నాయి. ఆ కలను సార్థకం చేసుకోగల శక్తి వాటికి ఉన్నదా? **ఎడిటర్ చైతన్య**

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక మృతితో ఒక కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం అన్ని విధాలుగా అండగా ఉంటాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద ప్రవళిక పార్థివదేహానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం ప్రవళిక తల్లిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. అదేవిధంగా ప్రభుత్వం, ఆర్టీసీ తరఫున కలిపి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయడంతో పాటు, ఆర్టీసీ తీసుకున్న నిర్ణయం మేరకు బ్యాంకు ద్వారా రూ.కోటి ప్రమాద బీమా పరిహారం కుటుంబానికి అందుతుందని వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ కుటుంబ సభ్యురాలిని కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆర్టీసీ యాజమాన్యం స్పందించి ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుందని, అయినప్పటికీ ప్రవళికను కాపాడుకోలేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

ఈ ఘటనకు కారణమైన వ్యక్తిపై తొలుత హత్యాయత్నం కేసు ఉండగా, ప్రవళిక మృతితో హత్య కేసు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు కార్మికుల సంక్షేమం, భద్రతకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది ఎవరైనా ప్రయాణికుల పట్ల తప్పుగా ప్రవర్తిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని సిబ్బందిపై దాడులకు పాల్పడకూడదని విజ్ఞప్తి చేశారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న ఆర్టీసీ సంస్థలో సిబ్బంది కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రయాణికులే దేవుళ్లుగా భావించి వారికి మెరుగైన సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. అదే సమయంలో కార్మికుల భద్రతకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అనేక నిర్ణయాలు తీసుకుందని, పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తోందని మంత్రి వివరించారు. ప్రవళిక కుటుంబానికి ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం, ఆర్టీసీ అన్ని విధాలా సహకరిస్తాయని, అయితే ఆ కుటుంబం కోల్పోయిన వ్యక్తిని తిరిగి తీసుకురాలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని, ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు కు ప్రధాని నరేంద్రమోదీ ఫోన్ చేశారు. రాష్ట్రంలో అర్నబ్, మురసు తుపాన్లతో కలిగిన నష్టంపై ఆయన ఆరా తీశారు. వారం వ్యవధిలో రెండు తుపాన్ల తాకిడి, ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాన్లతో కలిగిన నష్టాన్ని ప్రధానికి సీఎం వివరించారు. భారీ వర్షాలు, ఈదురుగాలులతో రైతులకు భారీగా నష్టం వాటిల్లిందన్నారు. రోడ్లు, విద్యుత్ సరఫరా సహా వివిధ రంగాలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని చెప్పారు. రాష్ట్రానికి తగిన సాయం అందించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తుపాను సహాయక చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం బాగా పనిచేసిందని మోదీ అన్నారు. అప్రమత్తతతో ఇబ్బందులను సమర్థంగా అధిగమించారని సీఎంను ప్రధాని ప్రశంసించారు.

ఈనెల 23న మేయర్లు, ఛైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారం: ఎస్ఈసీ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీలోని 13 కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీల్లో ఎన్నికల ఫలితాలు తేలడంతో మేయర్లు, ఛైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ముహూర్తం ఖరారు చేసింది. ఈనెల 23న మేయర్లు, ఛైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారం ఉంటుందని పేర్కొంది. డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్‌పర్సన్‌ల ఎన్నికపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. గతంలో మేయర్లు, ఛైర్‌పర్సన్‌ల ఎన్నిక పరోక్ష విధానంలో ఉండేది. తాజాగా ఈ రెండు పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. దీంతో గతంలో ఉన్న ఆదేశాలను సవరించి ఎస్ఈసీ తాజాగా ఉత్తర్వులు జారీ చేయనుంది.

పంటల బీమా పరిహారం త్వరగా అందించాలి..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ప్రకృతి వైపరీత్యాలతో తీవ్ర కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు కేంద్రం ఉదారంగా సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగానికి అండగా నిలిచేలా వీబీజీ రామ్‌జీ పథకం పనిదినాలను 200కు పెంచాలని కోరారు. అర్హులైన కరవు బాధితులకు డ్రాట్ కార్డులు జారీ చేయడంతో పాటు పంటల బీమా పరిహారాన్ని త్వరగా అందించాలన్నారు. కరవు, తుపాను నష్టాలతో సతమతమవుతున్న రాష్ట్రానికి ప్రత్యేక సాయం మంజూరు చేయాలని కేంద్ర బృందాన్ని కోరారు.

అర్హులైన కుటుంబాలకు డ్రాట్ కార్డులు ఇవ్వాలి..

కరవు పరిస్థితుల అంచనా కోసం రాష్ట్రంలో పర్యటించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ బుధవారం సీఎం చంద్రబాబును కలిసింది. ఈ బృందం ఈనెల 2, 3వ తేదీల్లో రెండు బృందాలుగా కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించింది. రాష్ట్రంలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైందని, రాయలసీమలో సాగు, తాగునీరు, పశుగ్రాసం సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సీఎం వివరించారు. 21 జిల్లాల్లో 388 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వీబీజీ రామ్‌జీ పథకం కింద పనిదినాలను 200కు పెంచాలని కోరారు. వ్యవసాయ పనులకు ఈ పథకాన్ని వినియోగించేలా వెసులుబాటు కల్పిస్తే రైతులకు కూలీల కొరత తీరడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుందని వివరించారు. అర్హులైన కుటుంబాలకు డ్రాట్ కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని, రైతుల రుణాల రీషెడ్యూలింగ్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

15 రోజుల్లో కేంద్రానికి నివేదిక..

పడిపోయిన భూగర్భ జలమట్టాలను పెంచేందుకు జల్ జీవన్ మిషన్‌ను విస్తరించాలని ముఖ్యమంత్రి కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, అనుసంధానానికి కేంద్రం సహకరించాలన్నారు.

'అగ్నివీర్'లకు శుభవార్త.. పదవీకాలం రెండేళ్లు పొడిగింపు!

మొదటిపేజీ తరువాయి

సాయుధ దళాల్లో బలగాల నియామకం కోసం చేపట్టే అగ్నిపథ్ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'అగ్నివీర్'ల పదవీకాలాన్ని రెండేళ్లు పొడిగించింది. దీంతో ప్రస్తుతం నాలుగేళ్లుగా ఉన్న పదవీకాలం ఆరేళ్లు అవుతుంది. ఈ ఏడాది డిసెంబర్ 31న త్రివిధ దళాల నుంచి సుమారు 18 వేల అగ్నివీర్‌లు బయటకు రానున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ ఎన్.ఎస్.రాజా సుబ్రమణి ఓ ప్రకటన చేశారు. సాయుధ దళాల్లో సేవలను కొనసాగించడానికి అగ్నివీరులందరికీ అవకాశం కల్పిస్తామన్నారు. రెండేళ్ల వెసులుబాటు పొందుతున్న అగ్నివీర్‌లకు ౯(వఅబతీవ శీట ౠస్త్రఅఅజవవతీం) వారి పనితీరు మదింపు ఆధారంగా శాశ్వత ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

పెళ్లికీ ఉందో కోర్సు.. ఆ కాలేజ్‌లో స్పెషల్ క్లాసెస్..!

ప్రస్తుతం అగ్నివీరులు నాలుగేళ్ల పాటు సైన్యంలో సేవలు అందించిన తర్వాత.. వారి ప్రతిభ, సంస్థాగత అవసరాల ఆధారంగా కేవలం 25శాతం మంది మాత్రమే సాయుధ దళాలలో శాశ్వత నియామకానికి అర్హత పొందే వీలుంది. మిగిలిన వారు పౌర ఉద్యోగాలలో చేరడానికి వీలుగా ఆర్థిక ప్యాకేజీ, నైపుణ్య ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారు.

యాదవుల ఆత్మగౌరవానికి పెద్దపీట.. సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండుగ హోదా: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

తమ ప్రభుత్వంలో యాదవులకు సముచిత రాజకీయ, సామాజిక ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని, ఈశ్వరమ్మ యాదవ్‌ను యాదగిరిగుట్ట ఆలయ బోర్డు సభ్యురాలిగా నియమించామని వివరించారు. యాదగిరిగుట్ట గోశాలలో గోవుల సంరక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తులో యాదవులకు దక్కాల్సిన వాటా వారికి దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. యాదవ సోదరుల ఆత్మగౌరవానికి ఎక్కడా భంగం కలగకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

తెలంగాణను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ అభివృద్ధి, మెట్రో రైలు విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి కీలక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ కార్యక్రమాలకు యాదవ సోదరులు సహకరించాలని ఆయన కోరారు. యాదవుల సంక్షేమం, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాధాన్యతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంతవరకు 2,21,500 ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయని ఈ దీపావళి రోజున ప్రతి ఇందిరమ్మ ఇంటిలో దీపావళి వేడుకల జరపాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఆరోజున పేదల ఇంట్లో వెలిగే ప్రతిదీపం తెలంగాణ ప్రజాప్రభుత్వ సంకల్పానికి ప్రతీక కావాలన్నారు. బుధవారం నాడు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి మంత్రి పొంగులేటి మాట్లాడారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక అవరోధాలున్నా పేదల ఆత్మగౌరవానికి చిహ్నమైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు నిర్ణయించిందన్నారు. భద్రత, భరోసాతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో తొలివిడత 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా ఇప్పటికి 2,21,500 ఇళ్లలో గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, మరో 1.90 లక్షల ఇళ్ళు వివిధ నిర్మాణదశల్లో పూర్తికానున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. గృహ ప్రవేశాలు జరుపుకున్న ఇళ్లకు దీపావళి రోజున ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ సభ్యులు, ఈ పథకంతో మమేకమైన అందరూ ఆ ఇళ్లకు వెళ్లి వారి ఆనందాల్లో భాగస్వాములు కావాలని కోరారు. దీనికి సూచికగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు అనే పోస్టర్‌ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి మంత్రి పొంగులేటి ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా రాష్ట్ర మంత్రి వర్గం ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని కోరుతోందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తొలి విడతగా 4.50 లక్షల ఇళ్లు, రెండో విడత 2.50 లక్షల ఇళ్లతో పాటు హైదరాబాద్ క్యూర్ ఏరియా పరిధిలో లక్ష ఇళ్లను మంజూరు చేశామని చెబుతూ హైదరాబాద్ తరహాలోనే రాష్ట్రంలోని నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ కార్పొరేషన్‌లలో కూడా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని ప్రకటించారు. జి+5 పద్దతిలో నిర్మించనున్న ఈ టవర్స్ నిర్మాణానికి సంబంధించి దీపావళి లోగా నోటిఫికేషన్ జారీ చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ నుంచి వచ్చే ఏడాది బోనాలు ఎత్తిస్తామని మంత్రి గారు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో రూ.40 వేల కోట్లతో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ఆపేదిలేదని స్పష్టం చేస్తూ ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు ప్రతి సోమవారం నేరుగా హైదరాబాద్ నుంచి అవినీతి రహితంగా నిధులను జమచేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, గ్రామాలేగాక మారుమూల ప్రాంతాలు, తండాలలో కూడా ఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని ఫలితంగా పేదవారి సొంతింటికల సాకారమవుతోందని మంత్రి పొంగులేటి అన్నారు.

ఏపీ లిక్కర్ స్కామ్..

మొదటిపేజీ తరువాయి

ఈనెల 16 వరకు ఈశ్వర్‌కు న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఏపీ లిక్కర్ స్కామ్‌లో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఈశ్వర్ గుర్తింపు పొందారు. లిక్కర్ కుంభకోణంలో అతడి పాత్ర, ఆర్థిక లావాదేవీలు, ఇతర కీలక వ్యక్తుల ప్రమేయంపై ఈడీ ఆరా తీయనుంది. కస్టడీ విచారణలో మరిన్ని కీలక విషయాలు



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 05, 2026

ఎల్బీ స్టేడియంలో ఆధునీకరించిన టెన్నిస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్

తెలంగాణను దేశంలోనే ప్రముఖ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్: నవంబర్ 4 జన తెలంగాణ

రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, క్రీడాకారులకు మెరుగైన వసతుల కల్పనలో భాగంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఆధునీకరించిన టెన్నిస్ కాంప్లెక్స్‌ను రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి, శంకర్ గీతా కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ

రాష్ట్రంలో క్రీడా రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఖేలో ఇండియా క్రీడల నిర్వహణ బాధ్యతలు తెలంగాణకు లభించడం రాష్ట్రానికి గర్వకారణమని, ఈ అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఖేలో ఇండియా క్రీడలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సీఎం కప్‌తో పాటు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు.

గతంలో నిరుపయోగంగా ఉన్న స్టేడియాలను పునరుద్ధరించి, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ స్కూల్స్ ఏర్పాటు ద్వారా తెలంగాణను దేశంలోనే ప్రముఖ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దడం



ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

ఖేలో ఇండియా నిర్వహణలో హైదరాబాద్ నగరంలోని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మెట్రో వాటర్ వర్క్స్, పోలీస్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్రీడా పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లోనూ పోటీల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ వంటి సంస్థలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని అధికారులకు సూచించారు.

క్రీడా అవకాశాలు జిల్లా కేంద్రాలకే పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల క్రీడాకారులకు సమానంగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందే అవకాశాలు ఉన్నందున యువత క్రీడలను కూడా ఒక మంచి కెరీర్‌గా ఎంచుకోవాలని పిలుపునిచ్చారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రీడాకారుల విజయాల్లో క్రీడా ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు.

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...

ఖేలో ఇండియా క్రీడల నిర్వహణ బాధ్యతలు తెలంగాణకు దక్కడం అంత సులభంగా సాధ్యపడలేదని, రాష్ట్రానికి ఈ అవకాశం తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేసిందని తెలిపారు.

రాష్ట్రంలో క్రీడా రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.800 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. దక్షిణ కొరియాలో కేవలం 32 ఎకరాల విస్తీర్ణంలోనే క్రీడా హబ్‌ను ఏర్పాటు చేసి, క్రీడా రంగంలో విశేష ఫలితాలు సాధిస్తున్నారని ఉదహరించారు. తెలంగాణలో వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉన్నందున అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనబరిచే వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. ఇటీవల ఆసియా క్రీడల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారిణి చికితకు కూడా త్వరలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు.

క్రీడల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం లభిస్తుందని, క్రీడల్లో విజయం సాధించడానికి ఆర్థిక స్థోమత కంటే ప్రతిభ, నైపుణ్యం, కృషి, పట్టుదల ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

క్రీడా ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారికి అత్యుత్తమ శిక్షణ అందించాలని, తద్వారా తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధించి రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని మంత్రి ఆకాంక్షించారు.

ఖేలో ఇండియా క్రీడల నిర్వహణను రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక అంశంగా పరిగణించి, అన్ని ప్రభుత్వ శాఖలు, క్రీడా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని, దేశవ్యాప్తంగా తెలంగాణ ఆతిథ్యం, నిర్వహణ సామర్థ్యం ప్రశంసలు పొందేలా సమష్టి కృషి చేయాలని మంత్రులు కోరారు

నీటి ట్యాంకర్ల సమ్మె విరమణ

-ూ== బయట నుంచి నీటి తరలింపునకు అంగీకారం
-హైడ్రా కమిషనర్ తోసమవేశం అనంతరం నీటి ట్యాంకర్ల యజమానుల అంగీకారం -తక్షణమే సరఫరాల పునరుద్ధరణకు నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 04: జన తెలంగాణ

నీటి ట్యాంకర్ల యజమానులు సమ్మెను విరమించారు. తక్షణమే నీటి సరఫరా పునరుద్ధరణకు అంగీకరించారు. బుధవారం హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గారితో వాటర్ ట్యాంకర్ల యజమానులు సమావేశమయ్యారు. వాటర్ ట్యాంకర్ల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించారు. కమిషనర్ గారి సూచనల మేరకు సమ్మె విరమణ చేయాలని నిర్ణయించారు. ఔటర్ రింగు రోడ్డు అవతల నుంచి నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు యజమానులు అంగీకరించారు. దీంతో గత రెండు రోజులుగా సాగుతున్న సమ్మె ముగిసింది. తక్షణమే నీటి ట్యాంకర్ల సరఫరాలను పునరుద్ధరించాలని నిర్ణయించింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సూచన మేరకు సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ గారి నేతృత్వంలో ప్రతినిధులు బుధవారం మధ్యాహ్నం హైడ్రా కార్యాలయంలో కమిషనర్ ఏవీ రంగనాథ్ గారిని కలిసి చర్చించారు.

ప్యూర్ ప్రాంతం నుంచి సరఫరా..

సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందిన అనంతరం ్రాఖ=జు (్రావతీఱ ఖతీఝుఅ =వస్త్రఱశీఅ) ప్రాంతం నుంచే బోరు నీటిని సేకరించి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు సంఘం సభ్యులు అంగీకరించారు. ఇకపై



తమ ట్యాంకర్ వ్యాపార కార్యకలాపాలన్నీ ్రాఖ=జు ప్రాంతం నుంచే నిర్వహిస్తామని వాటర్ ట్యాంకర్ల యజమానులు తెలిపారు. హైదరాబాద్ నగరం అత్యంత జనసాంద్రత కలిగిన ప్రాంతం కావడంతో పాటు ఎల్‌నినో ప్రభావం, తగినంత వర్షపాతం లేకపోవడం వంటి కారణాలతో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయి. ఈ పరిస్థితుల్లో నగరంలోని జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వాణిజ్య అవసరాల కోసం పెద్ద ఎత్తున భూగర్భ జలాలను తోడటం వల్ల స్థానిక నివాసితుల గృహ అవసరాలకు వినియోగించే బోర్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, అమీర్‌పేట, అశోక్‌నగర్ వంటి ప్రాంతాల్లో నీటికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ట్యాంకర్ల నిర్వాహకులు రవాణా దూరం, ఇంధన ఖర్చులను తగ్గించుకునేందుకు ఆయా ప్రాంతాలకు సమీపంలోని బోర్ల నుంచి నీటిని సేకరిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతోంది. సాధారణంగా గృహ అవసరాల కోసం వేసే బోర్లు 100 నుంచి 300 అడుగుల లోతు వరకు ఉంటుండగా, వాణిజ్య అవసరాల కోసం కొందరు 1,000 నుంచి 1,500 అడుగులు లేదా అంతకంటే ఎక్కువ లోతులో బోర్లు వేసి, అధిక సామర్థ్యం కలిగిన మోటార్లతో నీటిని తోడుతున్నారు. దీనివల్ల భూగర్భ జలాలపై మరింత ప్రభావం పడుతోందనీ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వాళ్ళకు వివరించారు.

స్థానికుల నిరసనలు, ఫిర్యాదుల నేపథ్యంలో...

ఈ సమస్యపై పలు కాలనీల సంక్షేమ సంఘాలు, స్థానిక ప్రజల నుంచి హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. తెల్లాపూర్ ప్రాంతంలో వాణిజ్య అవసరాల కోసం నీటిని తోడటాన్ని నిలిపివేయాలని స్థానికులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. సూరారం, జీడిమెట్ల ప్రాంతాల ప్రజలు తమ ఇళ్లలోని బోర్లలో నీరు అడుగంటిపోతోందని హైడ్రా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేశారు. ప్రజల ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, భూగర్భ జలాల శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టింది. చెరువుల నుంచి వాణిజ్య అవసరాల కోసం నీటిని తోడుతున్న బోర్లను గుర్తించి తొలగించే చర్యలు కూడా చేపట్టింది. నగరంలోని జనసాంద్రత అధికంగా ఉన్న, నీటి డిమాండ్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భూగర్భ జలాలను పెద్ద ఎత్తున వాణిజ్య అవసరాలకు వినియోగించకుండా నియంత్రించేందుకు వాటర్ బోర్డు, రెవెన్యూ, పోలీసు తదితర శాఖలతో కలిసి హైడ్రా సమన్వయంతో పనిచేసిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. అదే సమయంలో వాణిజ్య సంస్థలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటూ, ప్రజల గృహ అవసరాలకు నీటి లభ్యతను కాపాడేందుకు కృషి చేయనుందన్నారు.

వాటర్ ట్యాంకర్ల సమ్మె విరమణ హర్షణీయం

-సమస్య పరిష్కరించినందుకు హైడ్రాకు అభినందనలు
-హైడ్రా కమిషనర్ ను కలసి కృతజ్ఞతలు తెలిపిన హాస్టళ్ల నిర్వాహకులు

హైదరాబాద్, నవంబర్ 04: జన తెలంగాణ

హైదరాబాద్‌లో నీటి ట్యాంకర్ల యజమానులు సమ్మె విరమించడం పట్ల హాస్టళ్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంకర్ల యజమానులతో వెంటనే మాట్లాడి సమస్యను పరిష్కరించినందుకు గాను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం హాస్టళ్ల నిర్వాహకుల సంఘం ప్రతినిధులు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారిని కలిసారు. హాస్టళ్లకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా సమస్య పరిష్కారానికి చొరవ చూపిన హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారికి హాస్టళ్ల యజమానుల సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. జీవనోపాధి, విద్య, ఉద్యోగాల కోసం



హైదరాబాద్‌కు వివిధ ప్రాంతాల నుంచి ఎంతోమంది వస్తున్నారని, నగరంలోని హాస్టళ్లలో వేలాది మంది ఉంటూ నీటి అవసరాల కోసం ట్యాంకర్ల సరఫరాపై ఆధారపడుతున్నారని వారు పేర్కొన్నారు. నీటి ట్యాంకర్ల సమ్మె కొనసాగితే హాస్టళ్లలో ఉంటున్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్యాంకర్ల యజమానులతో చర్చించి... నగరంలోని జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగకుండా, తక్కువ జనసాంద్రత కలిగిన ్రాఖ=జు (్రావతీఱ ఖతీఝుఅ =వస్త్రఱశీఅ) ప్రాంతాల నుంచి నీటిని సేకరించి వ్యాపార కార్యకలాపాలు సాగించాలని ఎంతో దూర దృష్టితో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు సూచించిన విషయాన్ని వాటర్ ట్యాంకర్ల యజమానులు దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. ఈ సూచనతో ట్యాంకర్ల యజమానులు సమ్మె విరమించి నీటి సరఫరాలను పునరుద్ధరించేందుకు అంగీకరించడం హర్షణీయమని హాస్టళ్ల యజమానుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులకు నీటి సరఫరా సమస్య తలెత్తకుండా పరిష్కార మార్గం చూపినందుకు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల అభిప్రాయాలు సేకరించండి

యూనిఫాంల రంగు, డిజైన్లపై ప్రత్యేక దృష్టి
యూనిఫాం.. కిట్ల పంపిణీకి ఎస్‌వోపీ రూపొందించండి
ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 4 జన తెలంగాణ

విద్యార్థులకు అందించిన యూనిఫాంలపై వారినుంచి అభిప్రాయాలు (ఫీడ్ బ్యాక్) సేకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలోని ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు, కిట్ల పంపిణీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. గతంతో పోలిస్తే ఎంతో నాణ్యమైన యూనిఫాంలు, ఆకర్షనీయమైన రంగులు, డిజైన్లతో అందజేశామన్నారు. అయితే, ఆయా రంగులు, డిజైన్లకు సంబంధించి విద్యార్థుల నుంచి అభిప్రాయాలు (ఫీడ్‌బ్యాక్) సేకరించాలన్నారు. అలా చేస్తే ఎక్కువ మంది విద్యార్థులు కోరుకునే రంగులు, డిజైన్లకు భవిష్యత్‌లో ప్రాధాన్యమివ్వచ్చని అన్నారు. యూనిఫాంలతో పాటు టైలు, బెల్టులు, ఐడీ కార్డులు, షూలు, సాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, కార్పెట్లు, స్కూల్ బ్యాగుల పంపిణీ దాదాపు పూర్తయిందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఒకట్రెండు సంస్థల పరిధిలో కొన్ని వస్తువుల పంపిణీ 95 శాతం వరకు పూర్తయిందని చెప్పారు. ఆ వస్తువుల పంపిణీని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాదికి విద్యార్థులకు అందజేసే యూనిఫాంలు, ఇతర సామగ్రికి సంబంధించి విధి విధానాలను (ఎస్‌వోపీ) రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. విద్యార్థులకు అందజేసే వస్తువుల జాబితా రూపకల్పన, టెండర్లు, సరఫరా, అందజేత వరకు ప్రతిదీ నిర్దేశిత సమయంలో పూర్తవ్వాలని తెలిపారు.



పాఠశాలలు తెరిచిన రోజునే మొత్తం వస్తువులు అందేలా ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, రాష్ట్ర గిరిజన, వెనుకబడిన తరగతుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, వివిధ శాఖల అధికారులు షఫీఉల్లా, బాలమాయాదేవి, విజయేందిర బోయి, దివ్య దేవరాజన్, జి.రవి, బి.సైదులు, బీఎం సంతోష్, నవీన్ నికొలస్, సీతా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, అర్బన్ బయోడైవర్సిటీ (ఖదీణ) విభాగాలపై సమీక్ష

నిర్వహించిన జవీజ కమిషనర్
-- పౌర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి, ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

హైదరాబాద్, నవంబర్ 4, జన తెలంగాణ





సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) కమిషనర్ ఈరోజు ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ మరియు అర్బన్ బయోడైవర్సిటీ (ఖదీణ) విభాగాలతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు, వివిధ విభాగాల అధిపతులు, డిప్యూటీ కమిషనర్లు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, పౌర సేవల అందింపు తీరును సమీక్షించారు.

సమావేశంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, కొనసాగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతి, ప్రాధాన్యతా పౌర అభివృద్ధి ప్రాజెక్టుల అమలుపై కమిషనర్ సమీక్షించారు. ప్రజా ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సుస్థిర పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ప్రజలకు మెరుగైన వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, రహదారి కూడళ్ల అభివృద్ధి, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి మరియు ఆధునికీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, తరచూ నీటి నిల్వ సమస్యలు తలెత్తుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని ఆదేశించారు.

అన్ని విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని, కొనసాగుతున్న ప్రతి అభివృద్ధి పనిని నిరంతరం పర్యవేక్షించాలని, నిర్దేశించిన గడువులోగా పనులన్నీ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు.

అభివృద్ధి పనుల సమర్థవంతమైన అమలుకు జోనల్ కమిషనర్లు, విభాగాధిపతులు మరియు క్షేత్రస్థాయి అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని, నగర మౌలిక సదుపాయాలు మరియు పౌర సేవలలో ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా మెరుగుదలలు తీసుకురావాలని ఆదేశించారు.

హెచ్-సిటీ గ్రేడ్ సెపరేటర్, రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన జవీజ కమిషనర్

హైదరాబాద్, నవంబర్ 4, జన తెలంగాణ



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) కమిషనర్ ఖాజాగూడ, ఐఐఐటీ జంక్షన్ల వద్ద జరుగుతున్న హెచ్-సిటీ గ్రేడ్ సెపరేటర్ పనులతో పాటు సీపీ సైబరాబాద్ పరిధిలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ తనిఖీలో చీఫ్ ఇంజనీర్, చీఫ్ సిటీ ప్లానర్ (జజూ), జోనల్ కమిషనర్, శేరిలింగంపల్లి జోన్ సీపీ, డిప్యూటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితర సంబంధిత అధికారులు కమిషనర్ వెంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల ద్వారా ట్రాఫిక్ రాకపోకలు సులభతరం కావడంతో పాటు, ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని కమిషనర్ పేర్కొన్నారు. పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని, పనుల సకాలంలో పూర్తి కావడానికి ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సైబరాబాద్ పరిధిలో పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు మెరుగైన ట్రాఫిక్ నిర్వహణకు జవీజ కట్టుబడి ఉంది.

షెడ్యూల్ కంటే 6 గంటల ముందుగానే గండిపేట కాండ్యూట్ మరమ్మతు పనులు పూర్తి

105 ఏళ్ల పురాతన కాండ్యూట్‌లో భారీ లీకేజీలకు అడ్డుకట్ట
8 కీలక ప్రాంతాల్లో 90 శాతానికి పైగా లీకేజీల నియంత్రణలి
ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి వృథాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు
ప్రభావిత ప్రాంతాలకు దశలవారీగా తాగునీటి సరఫరా పునరుద్ధరణ

హైదరాబాద్ నవంబర్ 4 జన తెలంగాణ



హైదరాబాద్ నగరానికి ఉస్మాన్‌సాగర్ (గండిపేట) జలాశయం నుంచి ముడినీటిని సరఫరా చేసే ప్రధాన కాండ్యూట్‌లో భారీ లీకేజీలను అరికట్టేందుకు చేపట్టిన మరమ్మతు పనులను జలమండలి విజయవంతంగా పూర్తి చేసింది. నిర్ణీత గడువు కంటే 6 గంటల ముందుగానే పనులు పూర్తి చేసి నీటి సరఫరా పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించింది.

సుమారు 105 ఏళ్లకు పైగా నగరానికి సేవలందిస్తున్న ఈ పురాతన రాతి నిర్మాణ కాండ్యూట్‌లో కాలక్రమేణా రాతి కట్టడాలు, వాటి మధ్య జాయింట్లు దెబ్బతినడంతో పలుచోట్ల భారీ లీకేజీలు ఏర్పడ్డాయి. వీటిని పూర్తిస్థాయిలో నివారించేందుకు కాండ్యూట్ పునరుద్ధరణ పనులు చేపట్టాల్సి ఉండగా, అందుకు కొన్ని నెలల సమయం అవసరమవుతుంది. అయితే, రాబోయే ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి లభ్యతపై సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నందున, నీటి సరఫరాలో నష్టాలను తగ్గించేందుకు జలమండలి ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి, ఐఏఎస్ ఆదేశాల మేరకు కాండ్యూట్‌లో లీకేజీలు అధికంగా ఉన్న 8 కీలక ప్రాంతాలను గుర్తించారు. వాటి మరమ్మతుల కోసం నవంబర్ 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 36 గంటల పాటు షట్‌డౌన్ చేపట్టారు. సబ్జా కాలనీ, జానకీ నగర్, టోలిచౌకి, మణికొండ, గండిపేట ప్రాంతాల్లో చేపట్టిన మరమ్మతు పనులను అధికారులు, సిబ్బంది సమన్వయంతో వేగంగా పూర్తి చేశారు. పరిమిత సమయంలోనే గుర్తించిన ప్రాంతాల్లో 90 శాతానికి పైగా దీర్ఘకాలిక లీకేజీలను అరికట్టి, నీటి వృథాను గణనీయంగా తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. మరమ్మతు పనులు పూర్తయిన నేపథ్యంలో డివిజన్ శ×××, శ×ఎ, శఎ, శఎ×× పరిధిలోని ప్రభావిత ప్రాంతాలకు పంపింగ్, నీటి పంపిణీని దశలవారీగా పునరుద్ధరిస్తున్నారు. ఈ సమయంలో తాగునీటి సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని అర్థం చేసుకుని సహకరించిన నగర ప్రజలకు జలమండలి కృతజ్ఞతలు తెలిపింది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 05, 2026

కాంగ్రెస్ ఓటమి భయంతోనే 'ఓట్ చోరీ' కట్టుకథలు -

హైదరాబాద్ నవంబర్ 4 జన తెలంగాణ

ఎస్ఐఆర్ (ూ×=) పై విష ప్రచారం ఆపాలనీ

ఎన్నికల సంఘంపై బురదజల్లే కాంగ్రెస్ అరాచక రాజకీయాలను తిప్పికొడదాం అని తెలిపారు

వికారాబాద్ మేధావుల సదస్సులో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సూటి ప్రశ్నలు వేశారు

ఎస్ఐఆర్ (ూ×=) అంటే కొత్తదేమీ కాదు, స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటివరకు 12 సార్లు జరిగితే అందులో 10 సార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే జరిగిందన్నారు 13 కోట్ల ఓట్లు తొలగించారనేది కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న పచ్చి అబద్ధం; డ్రాఫ్ట్ జాబితాలో గుర్తించిన ూూణణ (వలసలు, మరణాలు, నకిలీ ఓట్లు) వివరాలను వక్రీకరిస్తున్నారనీ పేర్కొన్నారు

చనిపోయినవారి పేర్లు, ఒకే వ్యక్తికి రెండు మూడు చోట్ల ఉండే డూప్లికేట్ ఓట్లను జాబితాలోంచి తొలగిస్తే కాంగ్రెస్‌కు ఎందుకు అంత కడుపుమంట? దొంగ ఓట్లతో గెలవాలనే వారి కుట్రలు సాగవనే ఈ ఏడుపా?

క్షేత్రస్థాయిలో సర్వే చేసింది కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్యోగులైన బీఎల్వోలు, ఎమ్మార్వోలే; అన్ని పార్టీల బీఎల్ఏలకు పర్యవేక్షించే అవకాశం ఇచ్చినప్పుడు ఓట్ల చోరీ ఎక్కడ జరిగింది?

వరుస ఎన్నికల ఓటములను కప్పిపుచ్చుకోవడానికి ఈవీఎంలు, ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టుపై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందనీ మండిపడ్డారు

దేశ సరిహద్దులను అడ్డంపెట్టుకుని అక్రమంగా చొరబడిన రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల ఓట్లను కాపాడటమేనా కాంగ్రెస్‌కు ప్రజాస్వామ్య పరిరక్షణ?

ఎన్నికల్లో వరుస ఓములను తట్టుకోలేక కాంగ్రెస్, ఇండీ కూటమి పార్టీలు ప్రజాస్వామ్య సంస్థలపై విషం చిమ్ముతున్నాయని, ఓట్ చోరీ అంటూ ఎన్నికల సంఘంపైనా, కేంద్ర ప్రభుత్వంపైనా చేస్తున్న నిరాధార ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. వికారాబాద్ పట్టణంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై నిర్వహించిన మేధావులు, న్యాయవాదుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సదస్సులో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ అనేది దేశంలో ఏదో మోదీ గారి ప్రభుత్వంలో మొదటిసారిగా జరుగుతున్న ప్రక్రియ కాదని, స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇప్పటివరకు 12 సార్లు ఎస్ఐఆర్ నిర్వహిస్తే, అందులో.. 1952 నుంచి 2004 వరకు రాజీవ్ గాంధీ వంటి కాంగ్రెస్ ప్రధానుల కాలంలోనే పలుమార్లు సమగ్ర ఓటర్ల సవరణ జరిగిందని గుర్తుచేశారు. చివరిసారిగా 2002-2004 మధ్యలో సమగ్ర సవరణ జరిగితే, మళ్లీ 20 ఏళ్లకు పైగా సుదీర్ఘ విరామం తర్వాత ఎన్నికల సంఘం తన రాజ్యాంగబద్ధ బాధ్యతగా ఓటర్ల జాబితా ప్రక్షాళన చేపట్టిందని పేర్కొన్నారు.

13 కోట్ల ఓట్లు రాత్రికి రాత్రే తొలగించేశారంటూ రాహుల్



గాంధీ, కాంగ్రెస్ నేతలు ప్రజలను పచ్చి అబద్ధాలతో తప్పుదోవ పట్టిస్తున్నారని రాంచందర్ రావు మండిపడ్డారు. 13 కోట్లు అనేది ముసాయిదా (ణఝీఖ్) పరిశీలన దశలో గుర్తించిన ూూణణ (గైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్) నమోదులు మాత్రమేనని, క్షేత్రస్థాయి విచారణలు పూర్తయిన తర్వాతే తుది జాబితా వస్తుందని తేల్చిచెప్పారు. ఈ వివరాలను పరిశీలిస్తే 6.3 కోట్ల మంది శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లినవారు, 3 కోట్ల మంది చిరునామాల్లో అందుబాటులో లేనివారు, 2.8 కోట్ల మంది మరణించినవారు, మరో కోటి మంది ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో పేర్లు ఉన్న డూప్లికేట్ ఓటర్లు అని వివరించారు. దేశంలో ఏటా కోటి మంది వరకు మరణిస్తుంటే, గడిచిన ఇరవై ఏళ్లలో చనిపోయిన 10 నుంచి 12 కోట్ల మంది పేర్లను, హైదరాబాద్‌లోనూ వికారాబాద్‌లోనూ ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న అక్రమ ఓట్లను జాబితాలోంచి తొలగించకుండా అలాగే ఉంచాలా అని ఆయన కాంగ్రెస్ నేతలను నిలదీశారు. చనిపోయినవారి పేరుతోనూ, డూప్లికేట్ పేర్లతోనూ దొంగ ఓట్లు వేయించుకుని అధికారంలోకి రావాలనుకునే కాంగ్రెస్ కుట్రలకు గండిపడుతుందనే ఈ ఏడుపని ఎద్దేవా చేశారు.

ఎన్నికల సంఘం స్వతంత్రత గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు ఏమాత్రం లేదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఘాటుగా విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ప్రధానమంత్రి ఒక్కరే తమకు నచ్చిన వ్యక్తులను ఎన్నికల కమిషనర్‌గా నియమించుకునే ఏకపక్ష విధానం ఉండేదని, తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న నవీన్ చావ్లా వంటి వారిని కాంగ్రెస్ రక్షించుకున్న చరిత్ర ఉందని గుర్తుచేశారు. కానీ ప్రధాని నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేతలతో కూడిన కమిటీ ద్వారా ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ఉన్నతమైన ప్రజాస్వామ్య విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. 400లకు పైగా అసెంబ్లీ ఎన్నికలు, 20 లోక్‌సభ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించిన ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ అని, అలాంటి సంస్థపై నెపం నెట్టడం సిగ్గుచేటని అన్నారు.

క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతోందో వివరిస్తూ, ఈ ప్రక్రియలో కేంద్ర ప్రమేయం ఏమీ ఉండదని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్యోగులైన రెవెన్యూ యంత్రాంగం, ఎమ్మార్వోలు (జు=ూలు), అంగన్‌వాడీ మరియు ఉపాధ్యాయ సిబ్బంది అయిన బీఎల్వోలే ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రతి బూత్‌లోనూ బీజేపీతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు నియమించుకున్న బూత్ లెవల్ ఏజెంట్లు (దీూూలు) ప్రత్యక్షంగా పాల్గొంటున్నారని తెలిపారు. ముసాయిదా జాబితా విడుదల చేసిన తర్వాత ఏవైనా అభ్యంతరాలుంటే తెలియజేయడానికి పూర్తి చట్టపరమైన వెసులుబాటు ఉందని, ఎవరి పేరైనా పొరపాటున తొలగిస్తే ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్లు పర్యవేక్షిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులే సర్వే చేస్తుండగా 'ఓట్ చోరీ' ఎలా జరుగుతుందో కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.

దేశ సార్వభౌమాధికారం, భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని రాంచందర్ రావు స్పష్టం చేశారు. 1978లో అస్సాంలో జరిగిన విద్యార్థి ఉద్యమం, అక్రమ వలసదారుల నియంత్రణకు వచ్చిన ఐఎండిటి (×వీణు) చట్టం నేపథ్యాన్ని గుర్తుచేస్తూ, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల గుండా రోహింగ్యాలు, బంగ్లాదేశీ అక్రమ వలసదారులు దేశంలోకి చొరబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్, తృణమూల్ ప్రభుత్వాలు తమ స్వార్థ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వీరికి కార్డులు ఇచ్చి ప్రోత్సహించాయని ధ్వజమెత్తారు. భారతీయ పౌరసత్వం లేని చొరబాటుదారులను ఓటర్ల జాబితా నుంచి తొలగించకుండా దేశ భద్రతను ప్రమాదంలోకి నెట్టాలా అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే ఈ ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమర్థించిందని, పారదర్శకత కోసం 700 మందికి పైగా న్యాయాధికారులను నియమించిన విషయాన్ని గుర్తుచేశారు.

కాంగ్రెస్ పార్టీ 2014 నుంచి 2025 వరకు దేశంలో జరిగిన 56 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల చేతిలో ఘోరంగా తిరస్కరించబడిందని, ఈ ఓటములన్నీ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కాకముందు జరిగినవేనని రాంచందర్ రావు తేల్చిచెప్పారు. ప్రజలు తమను విశ్వసించకపోవడంతో ఆ నెపాన్ని ఈవీఎంలపై, న్యాయస్థానాలపై, చివరికి రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘంపై మోపి దేశంలో అస్థిరత సృష్టించాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల అధికారులు, మహిళా పోలీసు సిబ్బందిపై కాంగ్రెస్ శ్రేణులు భౌతిక దాడులకు పాల్పడటం వారి అరాచక వైఖరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని, కాంగ్రెస్, ఇండీ కూటమి పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను మేధావులు, విద్యావంతులు ప్రజల్లో ఎండగట్టాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

వెయ్యి కోట్ల ఎస్సీల భూమి కబ్జా చేస్తున్న కాంగ్రెస్ ఎంపి

బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ నవంబర్ 4 జన తెలంగాణ

వెయ్యి కోట్ల ఎస్సీల భూమి కబ్జా చేస్తున్న కాంగ్రెస్ ఎంపి.అని లిరేవంత్ రెడ్డి పాలనలో ప్రభుత్వ భూమికి రక్షణ లేదు.లిఅని ఆరోపించారు

15 రోజుల్లో భూమిని కాపాడకుంటే ఉద్యమిస్తం.

ఆ భూమి పేద ఎస్సీ గురుకుల విద్యార్థులదనీ గుర్తు చేశారు చేవెళ్ల సాక్షిగా ఎస్సీలను, కామారెడ్డి సాక్షిగా బిసిలను, వరంగల్ సాక్షిగా రైతులను, సరూర్ నగర్ లో నిరుద్యోగులను మోసం చేసి.. అధికారంలోకి వచ్చింది కాకుండా..నేడు కాంగ్రెస్ నాయకులు ఎస్సీల భూములను దోచుకుంటున్నారనీ ఇది ఎక్కడో మారుమూల గ్రామాల్లో కాదు, హైదరాబాద్ నడి ఒడ్డున శేరిలింగంపల్లి లో 4.13 ఎకరాల భూమిని కాంగ్రెస్ ఎంపి బలరాం నాయక్ కబ్జా చేస్తున్నారు. ఈ కబ్జాకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మద్దతు ఇస్తున్నారనీ ఆరోపించారు ఒక పక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములను కాపాడుతున్నామని చెబుతున్నారనీ మియాపూర్ భూములు కేసిఆర్ గారి చొరవ వల్లనే కాపాడబడ్డాయి.?కానీ రేవంత్ నేనే కాపాడానని చెబుతూ, మరుసటి రోజే ఆ భూములను వేలం వేసే కుట్ర చేసే ప్రయత్నం జరుగుతుంది. మరో పక్క అదే రేవంత్ రెడ్డి మద్దతుతో కాంగ్రెస్ ఎంపి ఎస్సీల భూమి కబ్జా చేస్తున్నారు అని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి చేతిలో ఏ భూమి సేఫ్ గా లేదు. 9200 ఎకరాల భూమిని 30 శాతానికి అమ్మే హిల్ట్ పాలసీ పై కేటిఆర్ మాట్లాడారనీ వెల్లడించారు స్థానికంగా ఆ భూమిలో అక్రమంగా గుడిసెలు వేసి నివాసం ఉఅటున్న వారు, భూ కబ్జా వెనుక పోరిక బలరాం నాయక్ ఉన్నారని చెప్తున్నారు. 2012 నుండి 2021 వరకు గురుకులాల సెక్రటరీగా పని చేశాను. అని ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా 2013 లో నోడల్ 4.13 టీసిబిసి (టీచర్ కెపాసిటీ బల్డింగ్ సెంటర్) నిర్మాణం చేయాలని, గురుకుల పాఠశాల కూడా ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేశారు.2014 లో ఆనాటి ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ప్రకారం 31 కోట్లు కూడా సాంక్షన్ చేశారు. ఆనాటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు, ఈ భూమి నిరుపయోగంగా మారుతుందని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు ఇచ్చారనీ అన్నారు 2016లో..డప్పులు కొట్టే కుటుంబాల పిల్లలు డాలర్లు సంపాదించాలని గొప్ప లక్ష్యంతో, ఆనాడు కేసిఆర్ గారి ఆదేశాల మేరకు పేద పిల్లల కోసం విదేశాలకు వెళ్లడానికి కావలసిన నైపుణ్యాలు నేర్పడానికి , 15 అంతస్థుల్లో సెంటర్ ఆఫ్ ఎక్సె లెన్స్ బిల్డింగ్ కట్టాలని ప్రతిపాదనలు సిద్ధం చేసి, రివ్యూ మీటింగుల్లో చర్చించాం. అని ఇపుడు అక్కడ భూమికి గజానికి 5 లక్షల ధర ఉందనీ మొత్తం 4.13 ఎకరాలు అంటే సుమారు 1000 కోట్ల స్కాం జరుగుతుంటే ఎవరూ పట్టించుకోవడం లేదు.గతంలో కేసిఆర్ ప్రభుత్వం హయాంలో చుట్టూ ప్రహారి గోడ కట్టే ప్రయత్నం చేస్తే.. ఈ రోజు కాంగ్రెస్ ఎంపి మరియు మంత్రి కలిసి ఆ భూమిలో డబ్బులు ఇచ్చి అక్రమంగా గుడిసెలు వేయిస్తున్నారు. అంతే కాకుండా అక్రమంగా కన్ స్ట్రక్షన్ ప్రారంభించారు.

నేను సెక్రటరీగా ఉన్నపుడు బలరాం నాయక్ గారు వచ్చి,మా దగ్గర రకరకాల డాక్యుమెంట్లు ఉన్నాయి, మీరు సపోర్ట్ చేయాలని అడిగారు. కానీ నేను ఒప్పుకోలేదు.

మీరు కాదు కదా, దేవుడు కూడా కబ్జా చేయలేడని తేల్చి చెప్పాను.



బలరాం నాయక్ ఆయన కుమారుడు కలిసి భూమి కబ్జా చేయాలని చూస్తూ, పేదలతో అక్రమంగా గుడిసెలు వేయిస్తున్నారు.

మీ దగ్గరే హైడ్రా ఉంది.

మీ దగ్గరే రెవెన్యూ ఉంది.

విజిలెన్స్ శాఖ మీ దగ్గరే ఉంది.

మీ దగ్గరే సంక్షేమ అధికారులేమో గాఢ నిద్రలో ఉన్నారనీ పేర్కొన్నారు

మరి ఎందుకు పట్టించుకోవడం లేదు?

రోజూ రాజీనాయా లేఖ జేబులో పెట్టుకొని తిరుగుతున్నా అని చెప్పే మంత్రి అడ్లూరి ఇపుడు రాజీనామా చేస్తారా?

శేరిలింగంపల్లి ఎమ్మార్వో ఏం చేస్తున్నారు?

మీ సంక్షేమ శాఖ అధికారులు ఎందుకు బోర్డు పెట్టడం లేదు?

అధికారులూ,మంత్రులు వాటాల కోసం అడుగుతున్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలో జరిగే అవినీతికి మహబూబాబాద్ కేంద్రంగా మారిందనీ గుర్తు చేశారు

మహబూబాబాద్ జిల్లాలో గురుకులాల అధికారులే స్వయంగా కాట్రాక్టర్లను లంచాలు అడుగుతున్నారు. దీనికి మహబూబాబాద్ అడ్డగా మారింది

మహబూబాబాద్ ఏ పథకం అయినా పైలెట్ ప్రాజెక్టు లాగా ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయాలని చూస్తున్నారు., వేం నరేందర్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్ రావు, పోరిక బలరాం నాయక్ గారు మహబూబాబాద్ కు చెందిన వారే. అని

బలరాం నాయక్ గారికి సూచన మీకు భూములు కబ్జా చేయాలని ఉంటే.. నేను వివరాలు ఇస్తా... వెళ్లి అక్కడ కబ్జా చేయండనీ తెలిపారు

గోపన్న పల్లి లో 27 ఎకరాలు రేవంత్ రెడ్డికి ఉంది.

కొంపల్లి నైమిషా రెడ్డి కి రెండున్నర ఎకరాలు ఉంది.

వెల్దండ లో 128 ఎకరాలు రేవంత్ రెడ్డికి ఉంది

తిరుపతి రెడ్డి కి కోస్గీలో వందల ఎకరాలు ఉన్నాయనీ

కొండల్ రెడ్డికి కొట్ర లో భూమి ఉంది.

పొంగులేటికి 300 పైగా ఎకరాల భూమి బాలాపూర్ లో ఉంది.

నార్సింగిలో 27 ఎకరాలు ఉందనీ తెలిపారు

వారి భూమి కబ్జా చేయండి.

ఎస్సీల భూమే దొరికిందా బలరాం నాయక్ ?.

శేరిలింగం పల్లి లో సర్వే నెం 20/1 బిసి స్టడీ సర్కిల్ కు చెందిన భూమి ని అక్రమంగా సాస్ ఇన్ ఫ్రా కు ఇచ్చారనీ అన్నారు

ఎస్సీ ఎస్టీ బీసీ లు హై టెక్ సిటీలో ఉండొద్దా? ఊరికి అవతలనే ఉండాలా?

కోడింగ్,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్,ఇంటర్ నెట్ థింగ్స్ నేర్చుకోవద్దా?

కూలీలుగానే బతకాల్లా? చెప్పులు,డప్పులు పారిశుధ్య కార్మికులుగానే ఉండాలా?

వేముల వీరేశం డప్పులు కొట్టుకుంట పోతరా?

మందుల సామేల్, నాగరాజు ఏం చేస్తున్నారు?

ఎస్సీ విద్యార్థులకు సంబంధించిన భూమి ఇది.

ఎస్సీ బిడ్డలు అన్ని ఖండాలకు వెళ్లి, ప్రపంచంలో అగ్రగామి శక్తిగా బతికేలా, కేసిఆర్ గొప్ప ప్రణాళిక చేస్తే..

రేవంత్ రెడ్డి కబ్జా దారుల చేతిలో పెట్టారనీ

అడ్లూరి అధికారులను తీసుకెళ్లి భూమిని కాపాడాలి.

హైడ్రా అధికారులు పేదల ఇళ్లు కూల్చడం కాదు. అని తెలిపారు

పేద వర్గాల పిల్లలకు చెందిన విలువైన భూమిని కాపాడండి.

పోలీసు అధికారులు కూడా స్పందించి అక్రమ నిర్మాణాలు తొలగించాలి

ఛీఫ్ సెక్రటరీ గారు కేవలం బిఆర్ఎస్ నాయకుల భూమిని మాత్రమే పెట్టారు.

ఇప్పటికీ రెండు సార్లు లేఖలు రాశాం. కానీ ఎలాంటి స్పందన రాలేదనీ

కాంగ్రెస్ నాయకుల భూమి వివరాలు ఛీఫ్ సెక్రటరీకి చెప్తే ఎలాంటి పట్టింపు లేదు.

ఇబ్రహీం పట్నంలో, ఇరిగేషన్ అధికారులు నాలా ఉంది,చెరువు ఉంది అని చెప్పినా... మల్ రెడ్డి రంగారెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డికి విల్లాలు ఇచ్చి... సంఘి అంబుజా అనే సంస్థ అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారన్నారు

15 రోజుల్లో భూమి స్వాధీనం చేసుకొని, సాంఘీక సంక్షేమ శాఖకు అప్పగించాలి.

వేలాది మందితో ఆ భూమి దగ్గరికి వెళ్లి మేమే కాపాడుకుంటం.

సంక్షేమ భవన్ ముట్టడిస్తాం.

ఈ కబ్జాలపై ప్రతి గ్రామంలో చర్చా జరగాలనీ

మహేశ్వరం మీర్ పేట పోలీస్ స్టేషన్ అల్మాస్ గూడ, దళిత క్రైస్తవుల మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం.

పోలీస్ స్టేషన్ కి వెళ్లిన బి ఆర్ఎస్ నాయకులు రాజీవ్ సాగర్, మోజెస్ వంటి వారిపై లాఠీ చార్జ్ చేయడం దారుణం. అని మండిపడ్డారు

నేను, బిఆర్ఎస్ నాయకులు సబితా ఇంద్రా రెడ్డి గారు అందరం కలిసి ట్వీట్ చేసి నిలదీస్తే అపుడు కేసు పెట్టారు.

జన్వాడ వంటి ప్రాంతాల్లో దళిత క్రైస్తవుల మీద జరిగిన దాడిని ఖండిస్తూ వారికి అండగా నిలబడి పోరాడినం.

లౌకికవాదం ఫరిడవిల్లాలని బిఆర్ఎస్ పోరాడుతుంది. మైనారిటీల హక్కులను కాపాడుతం. అని పేర్కొన్నారు

ఆర్టికల్ 25 ప్రకారం ఏ మతమైనా తమకు నచ్చిన మత ప్రచారం చేసుకోవచ్చు.

డిజిపి గారికి వారం క్రితం బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం చేసిన తర్వాత కూడా ఇలాంటి ఘటనలు జరగడం దారుణం.

రేవంత్ రెడ్డి పాలనలో శాంతి భద్రతలు తీవ్ర ప్రమాదంలో పడ్డాయనడానికి ఇదొక నిదర్శనం. అని తెలిపారు

ప్రెస్ మీట్లో రమేష్ నాయక్, కల్వకుర్తి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

3.323 కేజీల గంజాయి పట్టివేత..

హైదరాబాద్ నవంబర్ 4 జన తెలంగాణ



మేడ్చల్ గుండ్ల పోచంపల్లి మాలిబ్ కాక్‌ఫైర్ పబ్బు సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతు న్నాయనే సమాచారం మేరకు ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ ఏ సీఐ రమేష్ ఇతర సిబ్బంది కలిసి మూ డు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మూడు గంజాయి ప్యాకెట్లు 3.323 కేజీలుగా ఉంది. ఈ కేసులో షెక్ ముక్తార్(21), మహమ్మద్ గౌసోద్దీన్ (24) బుయ్య శుభం(21) అనే ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితులను, గంజాయిని మేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ రమేష్ తెలిపారు.

కల్తీ కల్లు ..నాటుసారాపై ఉక్కుపాదం మోపండి..

టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్, ఎక్సైజ్ టీమ్‌లకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి అదేశాలు.. పలు టీమ్‌లకు ప్రసంశ పత్రాలతోపాటు నగదు రివార్డులు..



హైదరాబాద్ నవంబర్ 4 జన తెలంగాణ

కల్తీ కల్లు తయారు చేయడానికి వినియోగిస్తున్న మత్తు పదార్థాలను, నాటుసారా తయారీకి వినియోగించే ముడి సరుకులపై ఉక్కుపాదం మోపాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి అదేశాలిచ్చారు.

డ్రగ్ కంట్రోల్ అడ్మీస్టేషన్ సమావేశ మందిరంలో బుధవారం 16 ఎక్సైజ్ ఎస్టీఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్‌తో పాటు ఎక్సైజ్ టీమ్‌లకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి చేతుల మీదుగా ప్రసంశ పత్రాలు, నగదు రివార్డులను అందించారు.

నిత్యం డ్రగ్స్, గంజాయి, నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ రావాణలో ప్రతిభ కనబరుస్తున్నందుకు డైరెక్టర్ అన్ని టీమ్‌లను అభినందిం చారు.

వీటితోపాటు ఆల్పోజోలం, బెల్లం, పటిక రవాణపై పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని, దిగుమతి మూలాలపై గట్టి నిఘా పెట్టి ఆల్పోజోలం రవాణకు అడ్డుకోవాలని అన్నారు.

నాటుసారా తయారీ కేంద్రాలపై నిత్యం దాడులలు కొనసాగించాలని అన్నారు.

రాజేంద్రనగర్‌లో గంజాయితో పాటు రివ్వాలర్, పిస్తోలను స్వాధీనం పట్టుకున్న సీఐ ప్రవీణ్‌కుమార్ టీమ్‌ను అన్ని టీమ్‌ల ముంద అభినందించారు.

గంజాయి, డ్రగ్స్, బెల్లం పట్టుకున్న 16 టీమ్‌లకు డైరెక్టర్ చేతుల మీదుగా నగదు రివార్డులను అందించారు. డైరెక్టర్ వెంట జాయింట్ కమిషనర్ అంజన్‌రావు, ఇంచార్జీ ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఫయాజోద్దీన్‌లు ఉన్నారు.

2014లో మిగులు విద్యుత్‌తో ఉన్న రాష్ట్రాన్ని దీ=ూ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టింది.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్ నవంబర్ 4 జన తెలంగాణ

2014లో మిగులు విద్యుత్‌తో ఉన్న రాష్ట్రాన్ని దీ=ూ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టింది.

డిస్కామ్‌లకు రూ. 80,000 కోట్ల అప్పులు, రూ. 30,000 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ లోన్లు, రూ. 62,000 కోట్ల నష్టాలు మిగిల్చారు.

అధిక వడ్డీకి తెచ్చిన రుణాలను బ్యాంకులు, కేంద్ర సంస్థలతో మాట్లాడి తక్కువ వడ్డీకి మార్చడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి రూ. 30,000 కోట్లు ఆదా చేసిందనీ పేర్కొన్నారు

గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ డిమాండ్ 20,000 మెగావాట్లు దాటినా ఎక్కడా గ్రిడ్ ఫెయిల్యూర్ లేకుండా మేనేజ్ చేస్తూ రైతులకు, పేద వర్గాలకు ఉచిత కరెంట్ ఇస్తున్నాం.

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ నిరంతరాయంగా అందేందుకు, ప్రభుత్వం నుండి నేరుగా సబ్సిడీ పొందేలా చూస్తున్నాం. అని అన్నారు

బొగ్గు లభించే సింగరేణి పిట్‌హెడ్ వద్ద కాకుండా బొగ్గు లేని ప్రాంతంలో ప్లాంట్ కట్టారని, ఇప్పుడు దేశీయంగా చౌకగా దొరికే సింగరేణి, నైనీ బ్లాక్ బొగ్గును అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నాం.

రాష్ట్రంలో 30% నుంచి 50% వర్షపాతం కొరత ఏర్పడిందని, సుమారు 30 లక్షల పంపుసెట్లలో 15 లక్షల పంపుసెట్లకు భూగర్భ జలాలు పడిపోవడంతో విద్యుత్ వినియోగం పెరిగిందనీ గుర్తు చేశారు

అలాగే హైడల్ పవర్ ఉత్పత్తి 4,000 మెగావాట్లు తగ్గింది.

హైదరాబాద్‌కు వస్తున్న 23% డాటా సెంటర్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అదనంగా 7,800 మెగావాట్ల (థర్మల్, సోలార్, విండ్) విద్యుత్ కోసం ఈఆర్‌సీ (జు=జ) ముందు ప్రణాళిక పెట్టాం. అని తెలిపారు

గత పాలకులు దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకోకుండా, పీక్ టైంలో యూనిట్‌కు రూ.15 నుండి రూ.17 పెట్టి బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేసి వేల కోట్లు దుబారా చేశారు.

ఇన్‌స్టాల్డ్ కెపాసిటీకి, అందుబాటులో ఉండే విద్యుత్‌కు మధ్య తేడాను గత విద్యుత్ మంత్రి గుర్తించలేకపోతున్నారన్నారు

లికరోనా సమయంలో కేసీఆర్ ప్రజలకు తప్పుడు భరోసాలు ఇచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతి విపత్తులపై ముందుగానే ప్రజలను అప్రమత్తం చేస్తోంది.

లికరువు మండలాల గుర్తింపు, గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పన కోసం ముందస్తు ప్రణాళికలు అమలు చేస్తున్నాం. అని

గతంలో ఉద్యోగులకు 20, 25 తేదీలు వచ్చినా జీతాలు అందని పరిస్థితి.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నెలా 1, 2 తేదీలకే జీతాలు అందిస్తున్నాం అని పేర్కొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 05, 2026

మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జిపై ట్రాఫిక్ నరకం

- ఏళ్ల తరబడి సమస్య, పట్టించుకునే నాథుడే కరువు
- ఇరుకైన వంతెనతో వాహనదారులకు నిత్యం అవస్థలు
- నాచారం నుంచి ఈసీఐఎల్, చర్లపల్లి వెళ్లాలంటే చుక్కలే
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం
- నాయకులకు ఫ్లెక్సీల హడావుడి తప్ప అభివృద్ధిపై చిత్తశుద్ధి ఏదీ.?



ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి మూడు సంవత్సరంలో ఉన్న ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి సున్న అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవే లక్ష్యం అంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎటుపోయాయో అని ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జి వాహనదారులకు నిత్యం నరకం చూపిస్తోంది. నగర శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతుండగా, అందుకు అనుగుణంగా నగరం లోపల రహదారులు, వంతెనల విస్తరణ జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఇరుకైన ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జి వద్ద ఏళ్ల తరబడి ట్రాఫిక్ సమస్య కొనసాగుతున్నా పరిష్కారానికి మాత్రం ఏమాత్రం మోక్షం కలగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ సమస్య కనిపించడం లేదా.? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. మల్లాపూర్ పరిసర ప్రాంతాలు, ఎస్‌బీ కాలనీ, అశోక్‌నగర్ నుంచి వచ్చే వాహనదారులకు ఈ బ్రిడ్జి దాటడం ఒక పెద్ద పరీక్షగా మారింది. నాచారం నుంచి ఈసీఐఎల్, చర్లపల్లి వైపు వెళ్లే వాహనాలు బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో వాహనాలు బారులు తీరడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. కొద్ది దూరం ప్రయాణించడానికి కూడా విలువైన సమయం వృథా అవుతోంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు వెళ్లాల్సి వచ్చినా ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూడేళ్లుగా ఏం సాధించారు.?

ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి ఈ సమస్యను పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి విస్తరణ చేపట్టాలా.? ప్రత్యామ్నాయ రహదారి నిర్మించాలా.? ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలా.? అనే అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం ప్రజాప్రతినిధుల పనితీరుపై అనుమానాలు కలిగిస్తోంది. మూడు సంవత్సరాలు గడుస్తున్నా నియోజకవర్గంలోని కీలక అభివృద్ధి పనులకు అసలు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు.

సమస్యలు లేని నియోజకవర్గమా.?

నియోజకవర్గంలో సమస్యలే లేవన్నట్లుగా ఎమ్మెల్యే చేసే



ప్రకటనలు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు పొంతన లేకుండా ఉన్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. మరోవైపు ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడాల్సిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సైతం ఈ విషయంలో పూర్తిగా విఫలం చెందారని ఆశించిన స్థాయిలో స్పందించడం లేదన్న విమర్శలు స్థానికుల నుండి వినిపిస్తున్నాయి.

ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన నాయకులు ఫ్లెక్సీలు, ప్రచార ఆర్భాటాలు, రాజకీయ కార్యక్రమాలకే పరిమితమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో అభివృద్ధి హామీలు గుప్పించే నాయకులకు ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలు మాత్రం కనిపించడం లేదా అని నిలదీస్తున్నారు.

ఇప్పటికైనా స్పందించేనా.?

మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జి విస్తరణకు సంబంధించి తక్షణమే సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య తీవ్రతను గుర్తించాలని కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్యతో ప్రజల సహనాన్ని పరీక్షించకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే ఈ నిర్లక్ష్యానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరిస్తున్నారు.

ఒలింపిక్స్‌లో పతకాల సాధనే తెలంగాణ క్రీడాకారుల లక్ష్యం కావాలి

క్రీడలు టైమ్‌పాస్ కోసం కాదు.. ప్రపంచం మనవైపు చూసేలా ఆడాలి: మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్ నవంబర్ 4 జన తెలంగాణ

క్రీడలు కేవలం టైమ్‌పాస్ కోసం ఆడేవి కావని, ప్రపంచ వేదికపై దేశ కీర్తి ప్రతిష్ఠలను చాటిచెప్పేలా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో పునర్నిర్మించిన టెన్నిస్ కాంప్లెక్స్‌ను మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

తెలంగాణలో క్రీడారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల కల్పన, శిక్షణ కోసం ప్రభుత్వం దాదాపు రూ. 800 కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు.

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో నిర్వహించనున్న ఖేలో ఇండియా క్రీడా పోటీల్లో 29 రాష్ట్రాల నుంచి దాదాపు 7 వేల మంది క్రీడాకారులు పాల్గొననున్నారని మంత్రి తెలిపారు. ఇంతటి ప్రతిష్ఠాత్మక క్రీడా పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పోటీలు రాష్ట్ర క్రీడారంగానికి మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ రెండో ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించామని మంత్రి వివరించారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సరైన అవకాశాలు, నాణ్యమైన శిక్షణ, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులను ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలతో సత్కరించిందని తెలిపారు. ప్రముఖ క్రీడాకారిణి నిఖత్ జరీన్, క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌లకు డీఎస్పీ ఉద్యోగాలు కల్పించి క్రీడాకారులను గౌరవించామని గుర్తుచేశారు. మనకంటే చిన్న దేశమైన దక్షిణ కొరియా ఒలింపిక్స్‌లో విశేషమైన పతకాలు సాధిస్తోందని, ఈ విషయంలో భారత్ ఇంకా ఎంతో పురోగతి సాధించాల్సి ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడాకారులు తమ లక్ష్యాలను చిన్నవిగా నిర్దేశించుకోవద్దని, నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో ప్రపంచ స్థాయి పోటీలకు సిద్ధం కావాలని సూచించారు. క్రీడలు టైమ్‌పాస్ కోసం ఆడకండి.. ప్రపంచం మీ వైపు చూసేలా ఆడండని, మీ ప్రతిభతో అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ జెండాను రెపరెపలాడించాలన్నారు. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలవండని మంత్రి వాకిటి శ్రీహరి క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపారు. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా తెలంగాణ క్రీడాకారులు కఠోర సాధనతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. క్రీడారంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాల పంట పండించే క్రీడాకారులను తయారు చేయడమే ప్రభుత్వ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు.

కరువు ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టాల సర్వేను వెంటనే పూర్తి చేయాలి

రైతులకు ప్రభుత్వ సహాయక చర్యలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి – జిల్లా కలెక్టర్ ప్రియాంక

ఎల్‌నినో ప్రభావంతో నారాయణపేట జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంట నష్టాల అంచనా సర్వేను క్షేత్రస్థాయిలో వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కరువు ప్రభావిత ప్రాంతాలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ప్రకారం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పంట నష్టాల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఆమె సూచించారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సర్వేయర్లు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాల శాతాన్ని, ప్రభావిత రైతుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలన్నారు. పంట నష్టానికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి, సర్వేను అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వ విపత్తు నిర్వహణ చట్టం కింద రైతులకు అందించాల్సిన సహాయక చర్యలు సకాలంలో అందాలంటే పంట నష్టాల అంచనా ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అధికారులు ఆలస్యం చేసే ప్రతి రోజు రైతులకు అందాల్సిన సహాయం మరింత ఆలస్యమవుతుందని గుర్తించి బాధ్యతతో పనిచేయాలన్నారు.

ఏఈఓల పనితీరులో మెరుగుదల అవసరం

వ్యవసాయ శాఖ పనితీరుకు సంబంధించి ప్రతి నెలా రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ నుంచి జిల్లాల వారీగా నివేదికలు వస్తున్నాయని, అందులో నారాయణపేట జిల్లా పలు అంశాల్లో మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ ఏఈఓల క్షేత్రస్థాయి పర్యటనలు, హాజరు, లాగిన్ వినియోగం వంటి అంశాల్లో వెనుకబడి ఉందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా ఈ అంశాలపై సమీక్షిస్తూ మెరుగుదలకు తగిన సమయం ఇచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదన్నారు.

నవంబర్ నెలకు సంబంధించిన ఏఈఓల హాజరు, క్షేత్రస్థాయి పర్యటనలు, వ్యవసాయ అధికారుల పనితీరుపై ప్రత్యేక నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా పనితీరును మెరుగుపరచుకోని ఏఈఓలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి తనకు అప్పగించిన బాధ్యతలను స్వీయ క్రమశిక్షణతో, పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.

ఈ-క్రాప్ బుకింగ్, అప్రూవల్ ప్రక్రియ వేగవంతం చేయాలి

ఈ-క్రాప్ బుకింగ్, అప్రూవల్ ప్రక్రియలో మండలాల



వారీగా ఉన్న పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాంకేతిక సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించుకోవాలని, క్షేత్రస్థాయి పర్యటనలు, ఇతర పెండింగ్ అంశాలను కూడా గడువులోగా పూర్తి చేయాలన్నారు. ధన్వాడ మండలంలో ఈ క్రాప్ సర్వేలి వెనకబడి ఉండటంపై ఏ ఈ వో ను నిలదీస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణ మండలంలో ఈ-క్రాప్ సర్వే 99.72 శాతం, అప్రూవల్ 99.52 శాతం పూర్తి చేయడంపై అధికారులను అభినందించారు. ఇదే తరహాలో ఇతర మండలాల అధికారులు కూడా పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. తక్కువ పురోగతి ఉన్న మండలాలు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నీటి లభ్యతను అంచనా వేయకుండా అప్పులు చేసి బోర్లు వేయడం, పంటల సాగు కోసం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ బోర్ల ఏర్పాటుకు సంబంధించి వాల్టా చట్టం ప్రకారం అవసరమైన అనుమతులు తీసుకోవాలని, గ్రౌండ్ వాటర్ శాఖ అనుమతి లేకుండా బోర్లు వేయడాన్ని ప్రోత్సహించవద్దని అధికారులకు సూచించారు.

రైతులకు భూగర్భ జలాల పరిస్థితి, నీటి లభ్యత, ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. గత సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం గురించి ముందుగానే అవగాహన కల్పించినప్పటికీ చాలామంది రైతులు అధిక పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్‌లో రైతులు ఆచితూచి పంటలు సాగు చేసేలా, నీటి పొదుపు చర్యలు పాటించేలా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నారాయణపేట జిల్లా ఈ ఏడాది సుమారు 45 నుంచి 50



శాతం లోటు వర్షపాతంతో తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటోందని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి అధికారి అప్రమత్తంగా పనిచేయాలని అన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలు తమ పనితీరును తక్షణమే మెరుగుపరుచుకోవాలని, వచ్చే మంగళవారం నిర్వహించే సమీక్షా సమావేశం నాటికి ఈ-క్రాప్ బుకింగ్, అప్రూవల్, ఏఈఓల హాజరు, క్షేత్రస్థాయి పర్యటనలు, పంట నష్టాల సర్వే తదితర అన్ని అంశాల్లో స్పష్టమైన పురోగతి కనిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన అనంతరం ఇదే అంశాలపై మరోసారి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

రైతు మేళా కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు

ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు కొడంగల్ నియోజక వర్గంలో నిర్వహించనున్న రైతు మేళా కార్యక్రమానికి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమీకరణ, వారికి స్వాగతం పలకడం, ఆస్తుల పంపిణీ కార్యక్రమం, రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనే రైతుల ఎంపిక తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలన్నారు.

ప్రతి విభాగానికి బాధ్యతలు కేటాయించి సంబంధిత అధికారులకు విధుల ఉత్తర్వులు జారీ చేయాలని, కార్యక్రమం ముగిసిన అనంతరం రోజువారీ నివేదికను సమర్పించాలని ఆదేశించారు.

రైతుల సంక్షేమం, పంట నష్టాల అంచనా, ప్రభుత్వ సహాయక చర్యల అమలులో వ్యవసాయ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబ, జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు విడుదల ఆవాస్తవం

డాక్టర్ బి. గోపి ఐఏఎస్ సంచాలకులు వ్యవసాయ శాఖ తెలంగాణ

హైదరాబాద్, నవంబర్ 4: జన తెలంగాణ

రైతు భరోసా నిధులు విడుదలయ్యాయంటూ కొన్ని జిల్లాల రైతులకు బుధవారం ఉదయం సందేశాలు వచ్చినట్లు వ్యవసాయ శాఖ దృష్టికి వచ్చింది. ఈ విషయము గురించి సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (జణూజ)మరియు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఛీఱజ)సంస్థలతో చర్చించిన తర్వాత ఈ సందేశాలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని నిర్ధారణ జరిగింది

ఈ సందేశాల వెనుక ఉన్న వాస్తవికత నిర్ధారణ కోసం సైబర్ క్రైమ్ విభాగం పోలీసుల కి సమాచారం అందించి పూర్తి విచారణ చేపట్టాలని కోరడం జరిగింది

మేడ్చల్ – మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల రెవెన్యూ సమీక్ష సమావేశం

హైదరాబాద్ నవంబర్ 4 జన తెలంగాణ

మేడ్చల్ – మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల రెవెన్యూ సమీక్ష సమావేశం బుధవారం రోజున నిర్వహించారు. మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో బుధవారం ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ శాసన సభాపతి, వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారుమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...మూడు జిల్లాల గ్రామాల్లో భూ సర్వేలు అత్యంత పారదర్శకంగా జరగాలనిలి ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని రెవెన్యూ శాఖ అధికారులను హెచ్చరించారు. భూ సర్వేనే అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూ సర్వే జరగాలని సూచించారు. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా, ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ పని చేయాలనిస్పష్టం చేశారు. గ్రామాల్లోని భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కింది స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలనిలి సూచించారు. జిల్లా కలెక్టర్లు భూ సర్వే ప్రక్రియను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. భూ సర్వే సమగ్రంగా, పారదర్శకంగా జరగాలని, ఏ రైతుకు కూడా నష్టం జరగకుండా చూడాలని చెప్పారు. ప్రతి రోజూ రెండు గ్రామాల్లో తప్పనిసరిగా భూ సర్వే జరిగేలా చూడాలని ఆదేశించారు. విధుల పట్ల సబ్ రిజిస్ట్రార్లు తప్పు చేస్తే ఉపేక్షించేది లేదనిలి హెచ్చరించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సర్వేయర్లు, రెవెన్యూ శాఖ అధికారులు పని చేయాలనిఎవరు తప్పు చేసినా ఊరుకోబోమనితెలిపారు. ఎవరి పట్ల ప్రభుత్వానికి కక్ష లేదని సర్వే పట్ల, విధుల పట్ల కాలయాపన చేస్తే ఊరుకోబోమనిస్పష్టం చేశారు. -22-ఏ భూ సమస్యలపై ప్రతిపక్షాలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. -అందరూ కలిసి కష్టపడి పని చేస్తేనే లక్షల మంది రైతులు, ప్రజల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు.

ఈ సమావేశంలో పాల్గొన్నవారు

మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి,కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది అని చౌడపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ అన్నారు. పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండలంలోని కిష్టంపల్లి గ్రామానికి మంజూరైన మహిళా స్వయం సహాయక సంఘం భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ...మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయడం ద్వారా సమావేశాలు



నిర్వహించుకోవడానికి, పొదుపు సంఘాల కార్యకలాపాలను కొనసాగించడానికి, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి పరమేశ్వరి, గ్రామ సర్పంచ్ రాధిక కేశవులు, మల్కాపూర్ సర్పంచ్ లావణ్య రామాంజనేయులు, చెన్నయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య,గ్రామ నాయకులు, వార్డు సభ్యులు మదవులు, ఆంజనేయులు,దివిటి రాజు,ఆంజనేయులు, వెంకట్రాములు,సత్యం పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 05, 2026

సొంతింటి కల నెరవేరిన వేళ.. అంబరాన్నంటిన సంబరం!

- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్
- లబ్ధిదారులకు ఆత్మీయ శుభాకాంక్షలు





పేద, మధ్యతరగతి కుటుంబాల దశాబ్దాల సొంతింటి కల నెరవేరిన వేళ, ఆయా ఇళ్లలో ఆనందోత్సాహాలు అంబరాన్నంటాయి. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న లబ్ధిదారు కళమ్మ నూతన గృహప్రవేశ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు షాద్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారులకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చైర్మన్ బసవేశ్వర్‌లు లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు సొంత ఇల్లు అనేది ఒక తీరని కల అని, అలాంటి కలను నిజం చేస్తూ వారి ముఖాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సొంతింట్లో అడుగుపెడుతున్న ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ దిలీప్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి ముబారక్ అలీ ఖాన్, చందు లాల్, మాధవులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, గడ్డమీది రమేష్, శేఖర్ గౌడ్, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కాశీమ్, విజయ్ రెడ్డి, జానీ, రవి, శ్రీకాంత్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు తెలియజేశారు.

చేగురులో నూతన స్వీట్ హౌస్..

- అట్టహాసంగా ,జై బాలాజీ రామ్ లాల్ స్వీట్ హౌస్, ప్రారంభం
- ప్రారంభించిన ముఖ్య అతిథి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- ప్రోపరేటర్ అరవింద్ మీర్జాకు ప్రత్యేక అభినందనలు





షాద్ నగర్, చేగుర్: వినియోగదారుల నమ్మకమే వ్యాపారానికి అసలైన పెట్టుబడని, వారికి ఎల్లప్పుడూ నాణ్యమైన, రుచికరమైన స్వీట్స్ అందించాలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈరోజు ?నందిగామ మండలం చేగూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "జై బాలాజీ రామ్ లాల్ స్వీట్ హౌస్" ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యాపార రంగంలో నాణ్యతకు పెద్దపీట వేసినప్పుడే వినియోగదారుల ఆదరణ లభిస్తుందన్నారు. చేగూర్ ప్రజలకు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన తీపి పదార్థాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొంటూ ప్రోపరేటర్ అరవింద్ మీర్జాకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారంలో మరింత రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిస్ చైర్మన్ మామిళ్ల విటల్, బుగ్గన్ గూడ మాజీ సర్పంచ్ రాజు, చేగూర్ కంటెస్టెంట్ సర్పంచ్ బంటారం మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్, బండ శ్రీనివాస్, నరేందర్, శేఖర్ గౌడ్, గుండాల శీను, శ్రీశైలం మహేందర్, రవీంద్ర, అభిరామ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

లా విద్యార్థిని డాకూరి చంద్రకళ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

- చంద్రకళ చిత్రపటం వద్ద నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు
- జీవితంలో స్థిరపడే సమయంలో చంద్రకళ మృతి చెందడం బాధాకరం
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్





కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో న్యాయవాద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని డాకురు చంద్రకళ ఆత్మహత్యకు పాల్పడడం చాలా బాధాకరమని, ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నానని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో నివాసముంటున్న చంద్రకళ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. చిన్ననాటి నుంచి ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించి ప్రముఖ విశ్వవిద్యాలయంలో న్యాయవాద విద్యను అభ్యసిస్తున్న సమయంలో ఆత్మహత్యకు పాల్పడడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచే విధంగా చంద్రకళ తన విద్యను కొనసాగించిందని, తమ కుటుంబ సభ్యులకు మంచి పేరు తెచ్చిందని గుర్తు చేశారు. జీవితంలో స్థిరపడి, తమ కుటుంబ సభ్యులకు అండగా ఉండే సమయంలో ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. చంద్రకళ కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం చేశారు. అండగా ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇందులో భాగంగానే చంద్రకళ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు నటరాజన్, కౌన్సిలర్లు శారద శేఖర్, వసంత శ్రీనివాస్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), పిన్నమోని గోపాల్, మాజీ కౌన్సిలర్ కానుగు అంతయ్య, మాజీ ఎంపీటీసీ బిశ్వ రామకృష్ణ, మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్, నాయకులు నందిగామ శ్రీనివాస్, మల్చలం భిక్షపతి, అశోక్ యాదవ్, చెర్క శివ, కొండ మల్లేష్, రాఘవేందర్ గౌడ్, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, వినోద్, కార్తీక్ గౌడ్, వెంకటేష్, ప్రవీణ్, చీపిరి సాయి, సందీప్ సింగ్, నవీన్, విజయ్, శ్రీనివాస్, సాయితేజ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగర్ గ్రామపంచాయతీని సందర్శించిన డి.ఎల్.పి.ఓ

- వాడుకలో లేని శిథిలా వ్యవస్థలో ఉన్న స్మశాన వాటిక సందర్శించిన డిఎల్పిఓ





మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామాన్ని బుధవారం రోజు నా డి ఎల్ పి ఓ సందర్శించడం జరిగింది స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ ను మరియు పలు వీధులను సందర్శించి మురికి కాలువలు రోడ్లను పరిశీలించి రాష్ట్ర కేంద్ర నిధులతో కొత్త పనులు ప్రారంభించాలని సూచించారు ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ సాయిబాబా మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్లు చెట్లు పల్లె అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు మునుముందు ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సర్పంచ్కి తెలియజేశారు సర్పంచ్ వెంకటేశం గారి శ్రీధర్ ఉప సర్పంచ్ చిక్కుడు స్వామి మాట్లాడుతూ త్వరలోనే గ్రామపంచాయతీ నిధులతో రాష్ట్ర నిధులతో మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సాయి బాబా గ్రామ సర్పంచ్ వెంకటేశం గారి శ్రీధర్ సెక్రెటరీ సునందరాజ్ ఉపసర్పంచ్ చిక్కుడు స్వామి వార్డు సభ్యులు వెంకటేశం గారి సిద్ధిరాములు శాలిపేట రేఖ రమేష్ మాసాపేట శ్రీనివాస్ మెండే శ్రీనివాస్ ఆర్టిఐ జిల్లా కార్యదర్శి చిక్కుడు మహేష్ ఆర్టిఐ జెంట్స్ సెక్రటరీ బుర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

వాడుకలో లేని స్మశాన వాటిక

గ్రామంలో సుమారు 10 సంవత్సరాల క్రిందట స్మశాన వాటిక నిర్మించిన గాని ఇప్పటికీ వాడకపోవడం గమనార్హంగా ఉందని తెలిపారు ఇకనైనా మరమ్మత్తులు చేసి స్మశానవాటికను అందరికీ సౌకర్య కరంగా ఉండాలని వెల్లడించారు

తాగునీటిని వృథా చేయవద్దు - మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

1, 12వ వార్డుల్లో నూతన బోరు మోటార్ల ప్రారంభం
ప్రజల మౌలిక వసతుల కల్పనే ధ్యేయం చైర్మన్ బసవేశ్వర్





ప్రతి ఒక్కరూ నీటిని ఎంతో విలువైనదిగా భావించి పొదుపుగా వినియోగించాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ, 12వ వార్డుల్లో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటార్లను బుధవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... భవిష్యత్తు తరాలకు తీవ్ర నీటి కొరత తలెత్తకుండా ఉండాలంటే ఇప్పటినుంచే ప్రతి బొట్టు నీటిని ఆదా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు తమ అవసరాలకు తగినంత మేరకే నీటిని వాడుకోవాలని, ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీలు లేదా నీటి వృథా కనిపిస్తే వెంటనే అరికట్టాలని కోరారు.

పట్టణంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా మున్సిపాలిటీ తరఫున తగిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు, పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గౌస్ జానీ, నాయకులు కళ్యాణ్ కార్ దిలీప్, శ్రీశైలం గౌడ్, చందు లాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ సోల్స్ డే సందర్భంగా ర్యాల రాజేందర్ యాదవ్‌కు ఘన సత్కారం

మెట్టుగూడలోని సెయింట్ ఆంథోనీస్ క్రైస్ కాథలిక్ స్మశాన వాటికలో ఆల్ సోల్స్ డే సందర్భంగా



ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్మశాన వాటిక అభివృద్ధికి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించిన సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్‌ను చర్చి ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చర్చి ప్రతినిధులు పీటర్, ప్రీతివ్ రాజ్, బొంబినా, మరియా తదితరులు ర్యాల రాజేందర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం.. దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

బీఆర్ఎస్ నాయకులు మంద జగన్



సికింద్రాబాద్: తీగుళ్ల పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని భావించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు మంద జగన్ తెలిపారు.బుధవారం బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని అంబర్‌నగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాంతంలో దోమల సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం అందించారు.దీంతో స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. దోమల ఉద్ధృతి, పరిసరాల పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహించి, దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టడంపై దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు చంద్రశేఖర్ రెడ్డి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

నేటి వరకు ప్రారంభానికి నోచుకోని మధిర ఎక్సైజ్ శాఖ భవనం

డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖకు నేటికీ సొంత భవనం కరువు





మధిర:తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఎక్సైజ్ శాఖకు సొంత భవనం నిర్మించి 15 ఏళ్లు పూర్తయినా ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు.

మధిర పట్టణంలో ఎక్సైజ్ శాఖకు సొంత భవనాన్ని 2010లోనే పూర్తి చేశారు. నిర్మాణం అంతా పూర్తయినా ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ భవనం ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో భవనం నిరుపయోగంగా పాడుబడుతోంది.మరోవైపు మధిర ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నేటికీ అద్దె భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు.సొంత భవనం పక్కన ఉండి కూడా అద్దె భవనంలో పనిచేయడం,ప్రతి నెలా ప్రభుత్వం అద్దె చెల్లించాల్సి రావడం విమర్శలకు తావిస్తోంది.ఒకవైపు భవనం పూర్తయి ఉండి శిథిలావస్థకుచేరుకుంటుంటే, మరోవైపు అద్దె భవనంలో ఇరుకు గదుల్లో సిబ్బంది ఇబ్బందులుపడుతున్నారు. డిప్యూటీ సీఎం నియోజకవర్గంలోనే ఈ పరిస్థితి ఉండటంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తయిన ఎక్సైజ్ భవనాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, మరమ్మతులు చేసి ప్రారంభించాలని ప్రజలు, ఎక్సైజ్ సిబ్బంది కోరుకుంటున్నారు.

నీటి నిల్వ పనులకు ప్రజలు అధిక ప్రాధాన్యతనివ్వాలి

:సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



:నడిగూడెం ప్రభుత్వం చేపడుతున్న నీటి నిల్వ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులు, ప్రజలు సహకరించాలని గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు.బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో జల సంరక్షణ కుంట పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ప్రభుత్వం చేపడుతున్న నీటి నిల్వ పనులు జల సంరక్షణ కుంటలు,పంటకుంటలు,నీటి కుంటలు,బోర్ వెల్ రీఛార్జి, ఇంకుడు గుంతలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు జలీల్, వెంకన్న,శ్రీలేఖ, లింగయ్య,లక్ష్మి సుజాత,కళ్యాణి,మాధవి, రజిని,విజయమ్మ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకి గౌరవ వేతనం నెలకి 18000 రూపాయలు ఇవ్వాలి.

బెల్లంకొండ సత్యనారాయణ
రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి.



:నడిగూడెం. ఫీల్డ్ అసిస్టెంట్ లకి గౌరవ వేతనం నెలకి 18000 రూపాయలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తారీకు నుండి 18 తారీకు వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే అఖిలభారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లును కలిసి వారి సమస్యలను తెలుసుకున్న రైతు సంఘం,ప్రజాసంఘాల బృందం ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 47 79 జీవోని రద్దుపరిచి ఫీల్డ్ అసిస్టెంట్ లకి న్యాయం చేయాలని, గత 20 సంవత్సరాల నుండి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా సేవలందిస్తున్నారని వారిని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం సీనియర్ నాయకులు వీరాంజనేయులు, ఎస్కే లతీఫ్ బాబు, సుధాకర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు పద్మ ,కొరట్ల వెంకటేశ్వర్లు, అంబేద్కర్, సీతారాం రెడ్డి ,ఎస్.కె మాసంబి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

పోలీస్ కమిషనర్ రమేష్.

శేరిలింగంపల్లి:ముఖ్యమంత్రి ప్రతిపాదిత పర్యటన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సున్నం చెరువు, తమ్మిడికుంట చెరువుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తుపై అధికారులతో చర్చించారు.పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో



భారీ వర్షాలక: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ బైరు గోపి.



ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సింగరేణి ఎస్సై బైరు గోపి సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, రహదారులపైకి వరద నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాగులు దాటే సాహసం చేయవద్దని, పశువులను వాగుల వైపు తీసుకెళ్లవద్దని కోరారు.విద్యుత్ స్తంభాలు, తెగిన తీగలకు దూరంగా ఉండాలని, పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అప్రమత్తతే అతిపెద్ద రక్షణ అని, పోలీసుల మార్గదర్శకాలు పాటించాలని ఎస్సై పిలుపునిచ్చారు.

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

దంపతుల ఆహ్వానం

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఆయన సతీమణి మాలోత్ లలిత దంపతులు



సింగరేణి మండల ప్రజలకు ఆత్మీయ ఆహ్వానం పలికారు.తమ కుటుంబంలో జరగనున్న డా. గాయత్రి – రామ్ నాయక్‌ల నిశ్చితార్థ వేడుకకు మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

ఈ వేడుక నవంబర్ 6వ తేదీ శుక్రవారం ఉదయం 9:45 గంటలకు హైదరాబాద్‌లోని జూబ్లీ కన్వెన్షన్, జూబ్లీ హాల్స్‌లో జరగనుంది.

కోటగిరిలో జిల్లాస్థాయి గో విజ్ఞాన పరీక్ష

బోధన్ డివిజన్ కన్వీనర్ తోట శ్రీకాంత్



కోటగిరి: మండలం గోసేవ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న గోవిజ్ఞాన పరీక్షలలో భాగంగా ఇందు జిల్లాస్థాయి గోవిజ్ఞాన పరీక్షలను కోటగిరి మండల కేంద్రంలోని పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బుధవారం నిర్వహించారు.ఈ పరీక్ష బోధన్ డివిజన్ కన్వీనర్ శ్రీకాంత్ జీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గో సేవ విభాగ్ బోధన్ డివిజన్ కన్వీనర్ తోట శ్రీకాంత్ మాట్లాడుతూ..ఇందూర్ జిల్లాలోని కోటగిరి ఖండ పరిధిలోని కోటగిరి, రుద్రూర్ మండలాలలో గ్రామాతో పాటు వర్ని మండల గ్రామాలను కలిపి నిర్వహించిన లెవల్ 1 పరీక్షను గ్రామ స్థాయిలో 3500 మంది విద్యార్థిని విద్యార్థులు రాయగా అందులోంచి జిల్లా స్థాయికి ఎంపికైన 14 పాఠశాలల నుండి 265 మంది విద్యార్థిని విద్యార్థులు కోటగిరి మండల కేంద్రమైన కోటగిరి జిల్లా పరిషత్ పీఎంశ్రీ పాటశాలలో పరీక్షలు రాయడం జరిగిందనితెలిపారు.ఇందులో మంచి మార్కులు సాధించి ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో విభాగ్ గోసేవ కన్వీనర్ ఆట్కూరి రాజ్ కుమార్, పాఠశాల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కండక్టర్ ప్రవళిక మృతికి నిరసనగా మధిర డిపోలో విధుల బహిష్కరణ



మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ ప్రవళికపై ప్రయాణికురాలు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడి, పది రోజులుగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందారు.ఆమె మృతి పట్ల మధిర డిపో కార్మికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మధిర డిపోలో మొదటి బస్సు నుంచే కార్మికులు విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులపై దాడులు జరగడం దురదృష్టకరమని, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.నిరసనలో డిపో జేఏసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవళికకు సంతాపం తెలిపారు.

చిన్నపాటి వర్షానికే బురదమయంగా ముత్యాలమ్మ గుడి ప్రధాన రోడ్డు

తొర్రూరు పట్టణంలోని 6 వ వార్డు ముత్యాలమ్మ గుడి ప్రధాన రోడ్లు చిన్న చిన్న వర్షపు



చినుకులకే బురదమయంగా మారుతున్నాయి. దీంతో అటుగా రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు బురద రోడ్లపై నడవలేక అవస్థలు పడుతున్నారు.ఇటీవల పైపులైన్ పనుల కోసం రోడ్డును తవ్వి పైపులైన్ ఏర్పాటు చేసినప్పటికీ, అనంతరం రోడ్డుకు సరైన మరమ్మతులు చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డంతా బురదమయంగా మారి ప్రజలకు నరకప్రాయంగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు సైతం జారిపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పైపులైన్ పనుల కారణంగా ధ్వంసమైన రోడ్డుకు నాణ్యమైన మరమ్మతులు చేపట్టి, ప్రజలకు పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కూటమి విజయంతో కోదాడలో తెదేపా శ్రేణుల సంబరాలు



కోదాడ:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించిన సందర్భంగా కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం కోదాడ పట్టణ తెదేపా అధ్యక్షులు కట్టా సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని, బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో కూటమి సాధించిన విజయం ప్రజల నమ్మకానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. ఈ విజయం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నేతలు తెలిపారు.తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం రాబోతున్నదని అన్నారు. జై తెలుగుదేశం, ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురవయ్య, బాలకృష్ణ, శోభన్ బాబు, రేవంత్ రెడ్డి, సురేష్, ఉపేందర్ గౌడ్, రాఘవయ్య, ఆశిష్, అనిల్, సురేష్, నాగేశ్వరరావు, వెంకట్రావు, మాధవరావు, ఆఫీజ్, ఆంజనేయులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

ఎస్ఐ ఏడుకొండలు.



అనంతగిరి మండల కేంద్రం లో వాహనాల తనిఖీలో మోతాదుకు మించి మద్యం సేవించి నటువంటి ఇద్దరు వ్యక్తులకు కోదాడ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారికి ఒకరోజు జైలు శిక్షను విధించినారు, ఆ ఇద్దరు వ్యక్తులని హుజూర్‌నగర్ జైలుకు పంపించినట్లు ఎస్ఐ ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

హీరోయిన్లకూ.. అలాంటి భారీ కటౌట్‌లు ఉండాలి: రెజీనా



చిత్ర పరిశ్రమలో హీరోలకు భారీ కటౌట్లు ఏర్పాటు చేయడం చూస్తుంటాం. అయితే హీరోయిన్లకూ అదే స్థాయిలో అభిమానుల నుంచి గుర్తింపు, గౌరవం దక్కాలంటున్నారు నటి రెజీనా . నయనతార నటిస్తున్న 'మూకుత్తి అమ్మన్-2' (తెలుగులో 'మహాశక్తి') విడుదల సందర్భంగా ఆమెకు 60 అడుగుల భారీ కటౌట్ ఏర్పాటు చేయడంపై రెజీనా హర్షం వ్యక్తం చేశారు. గతంలో హీరోలకే పరిమితమైన ఈ కటౌట్లు ఇప్పుడు కథానాయికలకూ దక్కడం మంచి మార్పన్నారు.

ఈ చిత్రంలో ప్రతినాయికగా నటించిన ఆమె.. ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "దశాబ్దాలుగా తమిళ చిత్ర పరిశ్రమలో అగ్ర హీరోలకే భారీ కటౌట్లు ఏర్పాటు చేయడం చూస్తున్నాం. హీరోయిన్లకు అలాంటి గౌరవం దక్కడం చాలా అరుదు. నయనతారకు భారీ కటౌట్ ఏర్పాటు చేసిన తర్వాతే 'తాయ్ కిళవి' సినిమా కోసం రాధిక మేడమ్‌కు కూడా ఏర్పాటు చేశారని తెలిసింది. హీరోలతో సమానంగా భారీ కటౌట్లు ఏర్పాటు చేయడం పరిశ్రమలో మంచి మార్పు" అని ఆమె అభిప్రాయపడ్డారు.

"ఈ సినిమాతో తొలిసారి ఓ భారీ కమర్షియల్ చిత్రంలో ప్రతినాయికగా నటించే అవకాశం వచ్చింది. ఇదొక కొత్త అనుభూతి. ఒకే తరహా పాత్రలకు పరిమితం కావడం నాకు నచ్చదు. అందుకే కథల ఎంపిక విషయంలో జాగ్రత్తగా ఉంటున్నా. తక్కువ సినిమాలు చేసినా మంచి పాత్రలు ఎంచుకోవాలనుకుంటున్నా" అని ఆమె తెలిపారు. సుందర్ సి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార , ఊర్వశి, రెజీనా కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవంబరు 6న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో నజ్రియ?



తెరపై క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సినీప్రియుల్లో మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్నారు మలయాళ తార నజ్రియా. 'సూక్ష్మదర్శిని' సినిమా తర్వాత కథానాయికగా ఆమె థియేటర్లలో సందడి చేసి రెండేళ్లైంది. అయినప్పటికీ ఆమె ఎప్పటికప్పుడు కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటిస్తూ తెర వెనుక నిర్మాతగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడామె హీరో సూర్య సరసన 'సీన్' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా నజ్రియా మరో తమిళ చిత్రంలో నటించనున్నట్లు తెలుస్తోంది. 'ఎల్ఐకే' సినిమాతో ఇటీవల ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయారు దర్శకుడు విఘ్నేశ్ శివన్. ఇప్పుడాయన తదుపరి చిత్రంలో కథానాయిక కోసం నజ్రియాని సంప్రదించనున్నారట. ఇప్పటికే ఇందులో నటుడు అరవింద్ స్వామి, భరత్ ప్రధాన పాత్రల్లో ఖరారయ్యారని, రొమాంటిక్ కామెడీగా రూపొందనున్న ఈ సినిమాని ప్యాషన్ స్టూడియోస్, నయనతార నిర్మాణసంస్థ రౌడీ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయని సన్నిహిత వర్గాల సమాచారం.

'స్త్రీ 2' తర్వాత ఏ సినిమా చేయకపోవడానికి కారణమిదే: శ్రద్ధా కపూర్



భారీవిజయం తర్వాత వరుసగా సినిమాలకు సంతకాలు చేస్తుంటారు కథానాయికలు. కానీ, బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. ఆమె ప్రధానపాత్రలో నటించిన 'స్త్రీ 2' (2024) ప్రపంచవ్యాప్తంగా రూ.875 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఘన విజయాన్ని అందుకుంది. ఆ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు వచ్చినా.. భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినా కొత్త చిత్రాలకు అంగీకరించలేదని శ్రద్ధ తెలిపారు. తాజాగా సోషల్‌మీడియాలో నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో ఆమె ఈ విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. సెషన్‌లో భాగంగా ఓ అభిమాని.. 'కెరీర్‌లో ముందుకెళ్లాలనుకునే యువతులకు మీరిచ్చే సలహా ఏంటని?' అడగ్గా.. ఆమె బదులిచ్చారు.

"నా అనుభవాన్నే చెబుతాను. 'స్త్రీ 2' తర్వాత నాకు చాలా సినిమా అవకాశాలు వచ్చాయి. మంచి పారితోషికాలు కూడా ఆఫర్ చేశారు. కానీ మనసుకు నచ్చిన కథ దొరికే వరకు ఓపికగా ఎదురుచూడాలని నిర్ణయించుకున్నా. అనుకున్నట్లే చేశా. మీ మనసు చెప్పేది వినండి. కొన్నిసార్లు అది కష్టంగా అనిపించినా.. చివరికి తగిన ఫలితం ఉంటుంది" అని ఆమె చెప్పారు.

ప్రస్తుతం శ్రద్ధ లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఈశా' చిత్రంలో నటిస్తున్నారు. ప్రముఖ లావణి కళాకారిణి 'విఠాబాయి నారాయణ్ గావ్‌కర్' జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. డిసెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఆమె మూడు సార్లు నా ఆఫర్‌ను రిజెక్ట్ చేసింది: సూర్య



సూర్య ప్రధాన పాత్రలో.. జీతూ మాధవన్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'సీన్' నజ్రియా కథానాయికగా నటిస్తున్నారు. నవంబరు 6న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సూర్య మాట్లాడుతూ.. పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. గతంలో నజ్రియా మూడు సార్లు తన ఆఫర్‌ను రిజెక్ట్ చేసినట్లు తెలిపారు. నాలుగో ప్రయత్నంలో అంగీకరించారని చెప్పారు.

"నా మూడు సినిమాల్లో నటించాల్సిందిగా నేను నజ్రియాని సంప్రదించా. వివిధ కారణాలతో ఆమె నా ఆఫర్లను తిరస్కరించింది. గత 12 ఏళ్లలో పలు తమిళ చిత్రాల్లో నటించే అవకాశాలు వచ్చినప్పటికీ ఆమె అంగీకరించలేదు" అని తెలిపారు. అవకాశాలను కోల్పోయినట్లుగా నజ్రియా భావించలేదని.. నచ్చిన కథలను ఎంచుకునే విషయంలో ఆమె చూపించే ఆత్మవిశ్వాసం అభినందనీయమని సూర్య ప్రశంసించారు. "12 ఏళ్ల తర్వాత తమిళ సినిమాల్లోకి తిరిగి రావడానికి ప్రధాన కారణం.. సూర్య సర్. గతంలో ఒకట్రెండుసార్లు వివిధ కారణాలతో ఆయనతో అవకాశాలను నేను తిరస్కరించా. ఇప్పుడు ఆయనతో కలిసి నటించడం చాలా సంతోషంగా ఉంది" అని నజ్రియా అన్నారు.



తాలి పాటతో దాదా!

ఈ క్రిస్మస్‌కి 'దాదా' చిత్రంతో బాక్సాఫీస్ బరిలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు నందమూరి బాలకృష్ణ. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాని గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్నారు. వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. కాజల్ అగర్వాల్ కథానాయిక. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం ముగింపు దశకి చేరుకున్న నేపథ్యంలో తొలి పాటను వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. దీపావళి సందర్భంగా ఈ గీతాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇది ముంబయి నేపథ్యంగా సాగే గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. దీంట్లో కుటుంబ భావోద్వేగాలకు ఎంతో ప్రాధాన్యముంది. బాలయ్య ఇందులో రెండు కోణాలున్న పాత్రలో అలరించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: అరవింద్ ఎస్ కశ్యప్.

నాకు జీవితంతో సమానం.... 'పాకెట్ రాకెట్స్'



'కమిటీ కుర్రోళ్ళు' చిత్రంతో నిర్మాతగా తొలి ప్రయత్నంలోనే జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు నిహారిక కొణిదెల. ఇప్పుడామె తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై మరో నిర్మాణ సంస్థ మాక్స్ సిటీ స్టూడియోస్‌తో కలిసి నిర్మించిన సినిమా 'పాకెట్ రాకెట్స్'. త్రినాథ్ వర్మ, నిర్మల్, శ్రియ కొంతం, జేడీ చక్రవర్తి ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ చిత్రాన్ని రుద్ర అత్రి తెరకెక్కించారు. ఇది డిసెంబరు 11న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర టీజర్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. "నాకు ఈ 'పాకెట్ రాకెట్స్' అనేది జీవితంతో సమానం. రోజూ ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు మనుషులంతా జీవితంతో జూదం ఆడుతూనే ఉంటారు. ఈ సినిమాలో అంజి, జేడీ, ఏసు పాత్రలు తమ జీవితాల కోసం అలా నిరంతరం పందెం కాస్తూ ఉంటాయి. ఇది ఆద్యంతం చాలా ఆసక్తికరంగా ఉంటుంది" అన్నారు. "ఇదొక అర్బన్ డ్రామా సినిమా. ఇద్దరు కుర్రాళ్లు తమ జీవితాల్ని బాగు చేసుకోవడం కోసం ఎలాంటి రిస్క్ తీసుకున్నారు.. ఆ ప్రయాణంలో వాళ్లకి ఎవరెవరు పరిచయమయ్యారు అన్నది ఆసక్తికరంగా ఉంటుంది" అన్నారు నటుడు త్రినాథ్ వర్మ. నటుడు జేడీ చక్రవర్తి మాట్లాడుతూ.. "ఏడాది క్రితం ఈ కథ విన్నా. నాకు చాలా షాకింగ్‌గా అనిపించింది. దీన్ని దర్శకుడు రుద్ర ఎంత గొప్పగా తెరపైకి తీసుకొచ్చారన్నది థియేటర్లలో సినిమా చూసి తెలుసుకోండి" అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, శ్రియా కొంతం, రాహుల్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

థియేటర్లలో అందర్నీ కడుపుబ్బా నవ్విస్తాం



"ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకుని చేసిన సినిమా 'ఈఎన్ఈ రిపీట్'. ఈ చిత్రం కచ్చితంగా ఆద్యంతం నవ్విస్తుంది" అన్నారు కథానాయకుడు విష్వక్ సేన్. ఆయన.. శ్రీనాథ్ మాగంటి, అభినవ్ గోమఠం, వెంకటేశ్ కాకుమాను ప్రధాన పాత్రధారులుగా తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన చిత్రమిది. విజయవంతమైన 'ఈ నగరానికి ఏమైంది' సినిమాకి సీక్వెల్‌గా ఇది ముస్తాబైంది. దీన్ని సృజన్ ఎరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మించగా.. శివాత్మిక రాజశేఖర్, అనీషా ఆంబ్రోస్ కథానాయికలుగా నటించారు. ఈ చిత్రం ఈ నెల 19న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. "ఈ సినిమాకి కచ్చితంగా కుటుంబ సమేతంగా రండి. 19న థియేటర్లలో అందర్నీ కడుపుబ్బా నవ్విస్తాం" అన్నారు దర్శకుడు తరుణ్ భాస్కర్.

రాప్తాడు ఘటన.. సినిమాను బలి పశువుగా చూపడమేనా?:సందీప్‌వంగా ఫైర్



అనంతపురం జిల్లా రాప్తాడులో 10వ తరగతి బాలికపై జరిగిన దాడి సర్వత్రా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. హేమంత్ అనే ఉన్మాది తరగతి గదిలోకి వెళ్లి మరీ ఎలక్ట్రిక్ రంపంతో బాలికపై దాడి చేసిన ఘటన ప్రతి ఒక్కరినీ తీవ్రంగా కలచి వేసింది. అదే సమయంలో పాఠశాలల్లో చిన్నారుల భద్రత అంశంలోనూ అనేక ప్రశ్నలు మొదలయ్యాయి. దీనిపై సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా నేటి బాల బాలికలపై సినిమాలు, అందులోని హింస ప్రభావాన్ని తెలియజేస్తూ పలువురు పోస్టులు పెడుతున్నారు.

ముఖ్యంగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' మూవీని కూడా చర్చలోకి తీసుకురావడం గమనార్హం. అందులో కథానాయకుడు తన సోదరిని ర్యాగింగ్ చేసిన వారికి వార్నింగ్ ఇవ్వడానికి కాలేజ్‌లోకి ఏకంగా గన్ తీసుకుని వెళ్తాడు. రాప్తాడు ఘటన కూడా ఇలాగే ఉందంటూ ఎక్స్ వేదికగా విమర్శలు మొదలయ్యాయి. సినిమాలు, ఆ తర్వాత వీడియో గేమ్‌ల్లో హింస.. పిల్లలు, యువతపై ప్రభావం చూపుతోందని విమర్శించడం మొదలు పెట్టారు. దీనిపై సందీప్‌రెడ్డి వంగా ఎక్స్ వేదికగా స్పందించారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775